ANDHRA JYOTI VIJAYAWADA Regd; No. HVJ 37

ఉదయం ★★★ Telephones: 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం!
వారం వారం తప్పక చదవండి.
వెల: 60 పైసలు

సంపుటి 15
సంచిక 117

విజయవాడ, అక్టోబరు 29, 1974 మంగళవారం

6 పేజీలు
25 పైసలు

అయిదులక్షల విలువైన సర్పచర్మాలు

బొంబాయి, అక్టోబర్ 28— ఇక్కడ కాంతాక్రజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిన్న శుక్రవారం అధికారులు ఇద్దరు విదేశస్థుల నుంచి దాదాపు అయిదు లక్షల రూపాయల విలువగల పాముల చర్మాలను స్వాధీనం చేసుకున్నారు. విదేశాలకు దొంగతనంగా ఎగుమతిచేయడానికి ప్రయత్నిస్తుండగా వాటిని పట్టుకున్నారు. ఇవి రెండు సూట్‌కేసులలో వున్నాయి. అందులో ఒకటి రోమ్‌కు, రెండవది ఫ్రాంక్‌ఫర్టుకు వెళ్ళవలసివుంది. ఇద్దరు విదేశీయులను దర్యాప్తుకోసం అరెస్టు చేశారు.

ఇండియా, అమెరికా సంబంధాలలో నూతన శకానికి నాంది

వివిధ రంగాలలో సహకారానికై జాయింట్ కమిషన్ ఏర్పాటు ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 28—వివిధ రంగాలలో రెండు దేశాల మధ్య మరింతగా సంబంధాలను కల్పించడానికి వీలుగా ఇండో-యునైటెడ్ స్టేట్ జాయింట్ కమిషన్ ఏర్పాటుచేసే ఒక ఒప్పందంపై విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్, అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ నేడిక్కడ సంతకాలు చేశారు.

రెండు దేశాల మధ్య సంబంధాల అభివృద్ధిలో ఇది ఒక ప్రధాన ఘట్టం అని సంతకాల కార్యక్రమం ముగిసిన పిదప ఆ ఇరువురు నాయకులు పేర్కొన్నారు.

వచ్చే సంవత్సరం మొదట్లో వాషింగ్టన్‌లో ఈ కమిషన్ మొదటిసారి లాంఛనంగా సమావేశం కావాలని డాక్టర్ కిసింజర్ ప్రతిపాదించారు.

ఈ ప్రతిపాదనను శ్రీ చవాన్ అంగీకరించినట్టు కూడా కిసింజర్ తెలియజేశారు.

విదేశాంగశాఖ కార్యాలయంలో కాన్ఫరెన్స్‌హాలుకు కిసింజర్ అయిదు నిమిషాలు ఆలస్యంగా రాగా శ్రీ చవాన్ అనుకున్న సమయానికి అయిదు నిమిషాలు ముందుగా వచ్చారు

ఇగ్లీషులోను హిందీలోనూ రూపొందించిన ఒప్పందంపై ఉభయ పక్షాలకు చెందిన అధికారులు విలేకరులు హర్షధ్వానాలు చేస్తుండగా ఇరువురూ సంతకాలు చేశారు

అత్యంతమైన సహకారానికి ఒక సంస్థాగత రూపం కింద జాయింట్ కమిషన్ కనీసం ఏటా ఒకసారి సమావేశం అవుతుంది. అవసరం అయినప్పుడల్లా ఈ కమిషన్ పరిశీలనా సమావేశాలు జరుపుతుంది.

అమెరికా, ఇండియాలలో ఆర్థిక, సాంకేతిక, వాణిజ్య సంస్థల మధ్య సహకారాన్ని దృఢతరంచేయడానికి ఈ కమిషన్ మార్గాలను అన్వేషిస్తుంది.

సైన్సు, టెక్నాలజీ రంగాలలో అమెరికా, ఇండియాలలోని నిపుణుల మధ్య సంబంధాలను పెంపొందించి, సహకారాన్ని ఎక్కువచేయడానికి గైకొనవలసిన చర్యలను గురించి ఈ కమిషన్ పరిశీలిస్తుంది.

ఎనర్జీ, వాటర్ మేనేజిమెంట్, ట్యాక్సుల పరిశోధన, విద్యా విషయక కార్యక్రమాల కోసం ఉపగ్రహాల వినియోగంవంటి రంగాలలో కార్యక్రమాలను రూపొందించే బాధ్యతలను కూడా ఈ కమిషన్ వహిస్తుంది.

ప్రధాని ఇందిరతో కిసింజర్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 28—భారత ప్రధాని శ్రీమతి ఇందిర, అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ మధ్య నేటి ఉదయం ఇక్కడ గంటసేపు అత్యంత స్నేహపూర్వకంగా చర్చలు జరిగినాయి. చర్చల సరళి పట్ల వారిరువురు హర్షం వ్యక్తం చేశారు.

వారిరువురి మధ్య సంభాషణలు చాలా భాగం ఎవరి సహాయం లేకుండానే జరిగినాయి. అనంతరం కిసింజర్ విలేకరులతో మాట్లాడుతూ "మన రెండు దేశాలమధ్య సంబంధాలను మెరుగుపర్చే" లక్ష్యంతో చర్చలు జరిగినాయని ఆయన అన్నారు.

"ఈ లక్ష్యం సాధిస్తున్నామని అనుకున్నాను మిశ్రా గృహంలో నేటి ఉదయం సమావేశమయ్యాడు. అనంతరం వారు శ్రీ బారువాకు స్వాగతం చెప్పేందుకు విమానాశ్రయానికి వెడతారట.

(మిగతా 3 వ కాలంలో)



కిసింజర్, చవాన్‌లు విందులో చేసిన ప్రసంగాలు ఉభయదేశాలమధ్య చర్చల ధోరణి ప్రతిబింబిస్తున్నదని పరిశీలకుల భావన

శ్రీకాకుళం జిల్లా గ్రామంలో ఐదుగురి దారుణ హత్య

హరిజన, అగ్రవర్ణాల వివాదం ఫలితంగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబరు 28— పాతపట్నం తాలూకాలో మారుమూల నున్న కొల్లివలస గ్రామంలో గత 26 వ తేదీ ఉదయం నాలుగు గంటల వ్యవధిలో అయిదు హత్యలు జరిగినట్టు శ్రీకాకుళం పోలీసులకు అందిన తాజా సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

గ్రామంలోని హరిజనులకు, ఇతరకులాల వారికి మధ్య దీర్ఘకాలంగా వివాదాలు ఉన్నాయని, దాని ఫలితమే ఈహత్య అని తెలుస్తున్నది.

26వ తేదీ ఉదయం గ్రామ నౌకరు, హరిజనుడైన బురిడి తమ్మయ్యను తన పొలం నుంచి తిరిగి వస్తుండగా హత్య చేయటం జరిగింది. గర్లపాడులో వున్న గ్రామ మున్సిఫ్ గ్రామంలోకి వచ్చి హత్య రిపోర్టు వ్రాస్తుండగా అతనిపై దాడిచేసి హత్య చేయడంజరిగింది. హరిజనునిహత్య చేశారన్న వార్త తెలియగానే గ్రామ హరిజనులు కొంతమంది కర్రలు, గొడ్డళ్ళు తీసుకొని రెండు కుటుంబాలపై దాడిచేయగా ఇద్దరు పురుషులు చనిపోయారు. మరిద్దరు స్త్రీలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని హీరమండలం ఆస్పత్రికి తీసుకెళ్ళగా అక్కడ డాక్టరు లేనందున ఒక స్త్రీ మరణించింది.

చనిపోయిన గ్రామమున్సిఫ్ శ్రీ టి. రంగనాయకులు పంచాయతీరాజ్ మంత్రి బావమరిది.

ఈ సమాచారం తెలియగానే పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. అనంతకృష్ణరెడ్డి, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వాయునందనరావు ఆ గ్రామం వెళ్లారు గాయపడిన వారికి చికిత్స చేయడానికి కొత్తూరునుంచి డాక్టర్లను పిలిపించడం ద్వారా వైద్య సహాయం కల్పించారు. తరువాత గాయపడినవారిని శ్రీకాకుళం కేంద్ర ఆస్పత్రికి పంపించారు. పోలీసు అధికారులు ఇంకా ఆ గ్రామంలోనే మకాంవేశారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నది. నేరస్తులని భావిస్తున్నవారు ఎవరిలో ఉన్నట్టు తెలుస్తున్నది.

"నీకు నెలవలు వున్నాయని నాకు తెలుసు అల్లుడూ, కాని ఏడు రోజులు పరసగా పాలు కొనుగోలు చేయకపోతే పాలకార్డు రద్దు అయిపోతుందట. అందుకనైనా వెళ్ళాలి మీరు!"

విజయవాడలో పట్టపగలు అయిదుగురి దారుణ హత్యాకాండ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 28— స్థానిక గవర్నరుపేట మ్యూజియం రోడ్డులో నేటి ఉదయం జరిగిన బొమ్మెలో అయిదుగురు వ్యక్తులు మరణించారు.

ఈ దారుణ హత్యాకాండ జరిగినప్పుడు పందులాడి జనం రోడ్డుమీద, మేడలపైన నిలబడి చూడడం జరిగింది. ఆ సంఘటనను తిలకించిన శ్రీ పురుషులు భయభ్రాంతులయారు.

హంతకులు హత్యలు జరిగిన అనంతరం ఒక చిన్నకారులో పరారీ అయినట్టు తెలిసింది.

ఈ హత్యలు మ్యూజియం రోడ్డులో ఒక మోటార్ స్పేర్‌పార్ట్స్ స్టోర్స్ లోను, ఎదురుగా రోడ్డుపైన జరిగాయి. హంతకులు పరారిఅయిన తదుపరి నలుగురు వ్యక్తులు రోడ్డుపై నెత్తురుమడుగులలో పడివున్నారు.

రోడ్డుమీద పడిపోయినవారిలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. కొనఊపిరితోవున్న మరి ఇద్దరిని పోలీసులు వచ్చి వెనువెంటనే ప్రభుత్వ అనువత్రికి తరలించారు. కాని వారు అనువత్రిలో అరగంట వ్యవధిలో చనిపోయారు.

హంతకులు హత్యలకు ఉపయోగించిన గొడ్డళ్ళు, దాకులు, కర్రలు రోడ్డుమీద పడివుండగా వాటిని పోలీసులు స్వాధీనపరచుకున్నారు. హత్యల అనంతరం ఆ రోడ్డు నెత్తురు మరకలతో, మారణాయుధాలతో కళకళలాడి పుండడంతో యుద్ధభూమిలా కనిపించింది.

విజయవాడ పట్టణంలో ఇంతకుముందెన్నడూ పట్టపగలు అయిదు హత్యలు ఒకేసారి జరగలేదని పలువురు చమో వృద్ధులన్నారు.

గత వారం రోజులనుంచి అనుదినం అయా ప్రాంతాలలో గలాటాలు జరుగుతున్నాయని, అక్కడ నివసించేవారు అన్నారు. ఈ హత్యల వెనుక రాజకీయ కక్షలు కూడా వున్నట్టు పలువురు అంటున్నారు.

నేడు హత్యలకు గురియైన వారిలో ఈ దిగువవారున్నారు.

(1) వంగవీటి రాధ, (2) దొంతంశెట్టి శ్రీనివాసరావు, (3) పర్వతనేని నాగేశ్వరరావు, (4) వి. నాగభూషణరావు, (5) సాల వెంకటేశ్వర్లు.

విజయవాడ నేషనల్ యూనియన్సు ఆసోసియేషన్‌ను ఇటీవలనే స్థాపించారు. ఆ సంస్థకు అధ్యక్షులు శ్రీ వంగవీటి రాధ. ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వి. నాగభూషణరావు. వీరిరువురు నిన్న కలెక్టరు క్యాంపు ఆఫీసు ఎదుట సుమారు 300 మందితో విజయవాడ నేషనల్ యూనియన్సు అసోసియేషన్ అధ్వర్యాన అధిక ధరలకు నిరసనగా ధర్నా జరిపారు.

పోలీసు కథనం

నేటి మధ్యాహ్నం ఒంటి గంటకు పోలీసు కంట్రోలు రూములో కృష్ణాజిల్లా డి.ఎస్.పి శ్రీ హెచ్.జె.దొర పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఈ దిగువ విషయాలను వివరించారు.

చనిపోయిన శ్రీ వంగవీటి రాధ ట్రేడ్ యూనియన్ నాయకుడని. 1972సంవత్సరం జూన్‌లో జరిగిన సి. పి. ఐ నాయకుడు స్వర్గీయ చలసాని వెంకటరత్నం హత్య కేసులో ముద్దాయని అన్నారు.

శ్రీ చలసాని వెంకటరత్నం హత్య కేసు విచారణ నవంబరు నెల్లవ తేదీన బందరు సెషన్సు కోర్టులో ప్రారంభం కానున్నదని అన్నారు.

వంగవీటి రాధ, అతని అనుచరులు ఇటీవల పట్టణంలోని పలువురు షాపులవద్దనుంచి చందాలు వసూలు చేస్తున్నారని అన్నారు.

నేటి ఉదయం వంగవీటి రాధ అనుచరుడు శ్రీ పర్వతనేని నాగేశ్వరరావు, రాధను, అతని అనుచరులను కారులో ఎక్కించుకుని ఒక మోటార్ స్పేర్ పార్ట్స్ స్టోర్స్‌కు చందా కోసం తీసుకు వెళ్ళినట్టు ఎస్. పి. తెలియచేశారు.

కారు కొట్టువద్ద ఆగిన పదుపరి శ్రీరాధను షాపులోకి రమ్మని అడిగారని. శ్రీ రాధ కొట్టులోకి వెళ్ళిన అనంతరం అంతకుముందే కొట్టులోవున్న వారు శ్రీ రాధను గొడ్డళ్ళతోను, దాకులతోను ఎదుర్కొని అ గదిలోనే హత్య చేసినట్టు అయన చెప్పారు.

శ్రీ రాధతో వచ్చిన మరికొందరు కొట్టు బయట నిలబడి వుండగా సుమారు ఎనిమిదింటికిస్తోగా శ్రీ రాధ కారును నడుపుకువచ్చిన శ్రీ వి. నాగభూషణరావును, శ్రీ పాం వెంకటేశ్వర్లును రోడ్డు మీద హత్యచేయగా వారు అక్కడికక్కడే మరణించారని అన్నారు.

శ్రీ పర్వతనేని నాగేశ్వరరావునుకూడా బాబులో పొడిచినేశారని, కాని అతను వ్యవహారాలు వుండగా అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కొంతసేపటికి అతను కూడా మరణించినట్టు చెప్పారు.

శ్రీ రాధలో వచ్చిన మరి నలుగురు అక్కడనుంచి పారిపోయి రాధ యింటికి చేరి హత్య జరిగిన తంతాన్ని రాధ అనుచరులకు తెలియచేయగా జారంచేసి హత్య జరిగిన చోటుసరాగా, హంతకులు కారులోపారిపోయారట. ఈ విషయంపై మరో రెండు నిమిషాలలో ఇన్స్పెక్టరు శ్రీ పంచాక్షర్లు పట్టణ సి ఐ శ్రీ పంచాక్షరి సాతన్నలనికి వచ్చారు. కాని వారు హంతకులను పట్టుకొనడానికి ప్రయత్నించగా వారు పారిపోయారని అన్నారు.

ఇక అయిదవ మనిషి విషయం. శ్రీ దొంతంశెట్టి శ్రీనివాసరావు పైనపేర్కొన్న స్టోర్స్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్నాడు. అతను షాపులో కౌంటర్ వద్ద వుండగా, అతన్ని కూడా పొడవగా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చనిపోయాడు.

హత్యలు జరిగిన అనంతరం హంతకులు కారులో పరారయారు.

వంగవీటి రాధ వయస్సు 28 సంవత్సరాలు. తల్లి, తమ్ముడు కలరు. రాధతో కారులో వచ్చినవారందరు ప్రత్యక్ష సాక్షులుగా పేర్కొనబడుతున్నారు.

హత్యావార్త తెలియగానే సెంట్రల్ రేంజి డి.ఐ.జి. శ్రీ ఎం. ఎస్. ఖాన్ ఇక్కడకు వచ్చారు.

పట్టణ డి.యస్.పి, శ్రీ వి. రామచంద్రుడు, కేసు విషయం దర్యాప్తు ప్రారంభించారు. గవర్నర్‌పేటలోని కూరలి ప్రదేశాలలో పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు.

సెక్షన్ 30 అమలు

ఈ సంఘటన అనంతరం ముందు జాగ్రత్త చర్యలకోసం నవంబరు ఆరవ తేదీవరకు సెక్షన్ 30ని అమలు చేసినట్టు డి.యస్.పి. తెలియచేశారు.

శ్రీ జయప్రకాశ్‌తో ప్రధాని చర్చలకు అవకాశాలు లేకపోలేదు"

పాట్నాలో కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

పాట్నా, అక్టోబరు 28— బిహార్‌లో ప్రస్తుత ఉద్యమం సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌లమధ్య చర్చలు జరిగే అవకాశం లేకపోలేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవకాంత్ బారువా నేడిక్కడ చెప్పారు.

నేడిక్కడకు రాగానే విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ, చర్చలు ప్రజాస్వామ్యంలో అవశ్యం అవరణీయమైన విధానమని, ప్రతికక్షులతో కూడా చర్చలు జరపడం అవసరమని అయన అన్నారు.

పాట్నా రాష్ట్రపతి భవన్‌కు స్వంత ఇంటికి వచ్చినట్లుగా వున్నదని ఆయన, ఇంటిని ఒక్కదిద్దగలమన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. శ్రీ బారువా కేంద్ర మంత్రి కాకముందు దీహాల్ గవర్నరుగా పని చేశారు.

శ్రీ బారువాకు స్వాగతం చెప్పడానికి ఇటీవల కాలంలో ఎన్నడూ రానంత అధిక సంఖ్యలో ప్రజలు విమానాశ్రయానికి వచ్చారు. శ్రీ బారువా విమానం దిగగానే వారు జయజయధ్వానాలు చేశారు. సి.పి.ఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావుకు స్వాగతం చెప్పేందుకు వచ్చిన పలువురు సి.పి.ఐ. కార్యకర్తలు కూడా వున్నారు.

శ్రీ బారువా వెంట అయన భార్య శ్రీమతి ప్రియంవద బారువా కూడా వచ్చారు. విమానాశ్రయంలో వారికి స్వాగతం చెప్పిన వారిలో రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్, ఏ.సి.సి. అధ్యక్షుడు శ్రీ నీలరాంసేకర్ వున్నారు.

దీహాల్ ఉద్యమాన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెసులో తగిన చర్యల పరిష్కారానికి మార్గాలు కనుగొనేందుకు స్థానిక నాయకులతో చర్చల నిమిత్తం శ్రీ బారువా ఇక్కడకు వచ్చారు. ఈ చర్చలలో పాల్గొనేందుకు దీహాల్‌కు చెందిన కేంద్రమంత్రులు శ్రీ ఎ.పి. శర్మ, శ్రీ నిత్యేశ్వర్‌ప్రసాద్, శ్రీ డి.పి. యాదవ్, శ్రీధరమ్ విద్యార్థి కూడా ఇక్కడకు వచ్చారు.

శ్రీ బారువా విమానాశ్రయం నుంచి నేరుగా పి.సి.సి. కార్యాలయమైన సదాకత్ ఆశ్రమానికి వెళ్ళారు.

ఇలావుండగా రైల్వేమంత్రి శ్రీఎల్.ఎన్. మిశ్రా, ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్ మధ్య రాజీ తత్వంగా కనిపిస్తున్నది.

తాము ముఖ్యమంత్రిగా కొనసాగుతామని శ్రీ మిశ్రాలో తమకు పట్టిన విధేయతను ఆయన ముఖ్యమంత్రి ఇటీవల చేసిన ప్రకటనలు శ్రీ మిశ్రాలో కలిగించాయని మీడియాతో మాట్లాడుతూ తమ అనంతరం చేసిన పిదా అభిప్రాయాలను కూడా వెలువడేలా, తమ స్థానాలను కాపాడుకోవాలని తాను కోరుకుంటున్నట్టు శ్రీమిశ్రాలో అయన కలిసినప్పుడు ముఖ్యాంశాలను వివరించినట్టు వారు తెలిపారు.

ఈ విధంగా కలిసిపోవడానికి సంభాషించిన అనంతరమే శ్రీ మిశ్రాతో తమకు ఎట్టి విభేదాలు లేవని, తమ యిద్దరిమధ్య సంబంధాలను విషపూరితం చేయడానికి కొందరు స్వార్థపరులు ప్రయత్నిస్తున్నారని శ్రీ గఫూర్ కలకత్తాలోను, పాట్నాలోను కూడా ప్రకటించివున్నారు.

శ్రీ గఫూర్ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరేవారు అధికంగావున్న ముఖ్యమైన కాంగ్రెసు నాయకులు కొందరు. అధిక సంఖ్యాకవర్గానికి ఎక్కువ ప్రాతినిధ్యం, గఫూర్ సన్నిహితులు కొందరు వుండే విధంగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు ఎత్తకం వేస్తున్నారు ఒకరిద్దరు ప్రస్తుత మంత్రులను తొలగించడంకూడా ఈ పథకంవల్ల సంభవం కావచ్చు.

గఫూర్‌కు బాగా సన్నిహితుడైన రామ్ లఖన్‌సింగ్ యాదవ్ మంత్రివర్గంలో చేరే అవకాశం బాగా వున్నది.

ఇలా వుండగా, కాంగ్రెసు అధ్యక్షుడు రానున్నందున, తమ తమ వాదాలను నవ్వుచెప్పేందుకు ఇరువర్గాలవారు తమలో తాము చర్చలు జరుపుకుంటున్నారు. గఫూర్‌కు అనుకూలురైనవారు అయన గృహంలో సమావేశం కాగా, శ్రీ మిశ్రావర్గంవారు అయన సోదరుడు, మంత్రి అయిన జగన్నాథ మిశ్రా గృహంలో నేటి ఉదయం సమావేశమయ్యారు.

(మిగతా 3 వ పేజీలో)

వైద్య విధానాల మధ్య సమన్వయం అవశ్యకత

హైదరాబాద్‌లో డాక్టర్ కరణ్‌సింగ్ ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28— విడి వైద్య విధానాల మధ్య ఎటిష్ఠమైన సమన్వయం వుండాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ శాఖల మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నేడు గట్టిగా కోరారు.

నేటి సాయంత్రం ఇక్కడ ప్రివెంటివ్ మెడిసిన్ సంస్థ అవరణలో కలరావిరోధన విభాగానికి ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ కరణ్‌సింగ్, రోగిని దృష్టిలో వుంచుకొని ఔషధాలు, చికిత్స వుండాలని అన్నారు.

పరిశోధన విభాగాల మధ్య సమన్వయం అన్నది వాటివరకే పరిమితం కాకుండా, వైద్య సౌకర్యాలలో కూడా వుండాలని అయన అన్నారు.

ఈ పరిశోధన విభాగాన్ని చేశంలోని అనేకవాది పేద రోగులకు అంకితం చేస్తూ డాక్టర్ కరణ్‌సింగ్, అంటువ్యాధులను సమూలంగా నిర్మూలించడంలో నిర్విరామంగా, నిరపేక్షకంగా పోరాటం కొనసాగించాలని చెప్పారు.

కేంద్రప్రభుత్వవైద్య, ఆరోగ్యశాఖకు, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖకు మధ్య సహకారం, సమన్వయం వుండాలని డాక్టర్ సింగ్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్యశాఖల మంత్రి శ్రీ కోదాటి రాజమల్లు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ సమాజ వ్యాధి వాక్సిన్ వాడకంలో కలరా వాక్సిన్ తయారికి వృద్ధి జరగాలని సూచించారు. ఈ వాక్సిన్ అభివృద్ధినానికి ఈ పరిశోధన కేంద్రం ప్రాధాన్యత ఇస్తుగలదన్న ఆశాభావాన్ని అయన వెల్లడించారు.

కార్యక్రమం వైద్య పరిశోధన సంచాలకుడు డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి. గోపాలన్, వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ జనరల్ శ్రీ బాబ్జీ కూడా ప్రసంగించారు.

వైద్య సర్వీసుల డైరెక్టర్ డాక్టర్ వి.వి.సి. రావు తొలుత స్వాగతం తెలిపారు. ప్రసంగించే పిదపనే సంస్థ డైరెక్టర్ ద్వారా రాజ్యలక్ష్మి వందన సమర్పణం చేశారు.

"కేంద్ర ప్రభుత్వ విధానాలే ప్రస్తుత దుస్థితికి కారణం"

జనసంఘ్ నాయకుడు శ్రీ బాజ్‌పాయ్ ఆరోపణ

వరంగల్లు, అక్టోబర్ 28— కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పొరపాటు విధానాలవల్ల ప్రస్తుతం ప్రత్యేకించి ఆహార ధాన్యాల కొరత ఏర్పడ్డాయని జనసంఘ్ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ.బి. వాజ్‌పాయ్ ఉదహరించారు.

గత రాత్రి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో సహా పెద్ద సభలలో ప్రసంగిస్తూ ఆయన ఈ సమర్థన చేశారు.

సరఫరాల పెల్లుపం వస్తేతప్ప దేశానికి ముక్తిలేదని, కాంగ్రెసు దుష్పరిపాలనను తొలగించడం ద్వారానే అది వస్తుందని అయన అన్నారు.

ప్రణాళికలో లోపం, ప్రాధాన్యతల అక్రమ నిర్ణయంవల్ల ఆహారధాన్యాల కొరత ఏర్పడిందని అయన అన్నారు.

దేశభక్తి, ఆత్మ విశ్వాసం పెంచే విధంగాను, తాము నేర్చుకున్న దానివల్ల ఉపాధి లభించే విధంగా విద్యా వ్యవస్థ ఉండాలని శ్రీ బాజ్‌పాయ్ అన్నారు.

అసమానతల తొలగింపుకు చిన్న, మీడియం తరగతి పరిశ్రమలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలలోను పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయటంవల్ల అయిన విధంగా వ్యక్తులకు ఉపాధి కలుగుతుందని అయన అన్నారు. తద్వారా సొంత పంటి నిత్యావసరాల వస్తువులను స్థానికంగా ఉత్పత్తిచేయాలని అయన కోరారు.

అవినీతి, నిరుద్యోగం కాంగ్రెసు పరిపాలనవల్లనే బిహార్ ప్రజలు ఆందోళన ప్రారంభించవలసివచ్చిందని జనసంఘ్ నాయకుడు అన్నారు. ఆ దుష్పరిపాలన కొనసాగినట్లయితే, ఉద్యమం మొత్తం దేశానికి వ్యాప్తించేటంతగా జరుగుతుందన్నారు.

అంతకుముందు వరంగల్లు జిల్లా యువజన సంఘం సమావేశంలో మాట్లాడుతూ పొరాగ్రహంతమైన దేశంగా దేశాన్ని తీర్చి దిద్దవలసిన బాధ్యత యువజనులది అయన చెప్పారు

పిన్న ఇక్కడి బహిరంగ సభలో ప్రసంగిస్తూ, అక్కడ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతలు, వాటి పరిణామాలను వివరించి, ఇందిరా గాంధి ప్రధాని పదవిని వదలి పెట్టాలని అయన కోరారు.

(మిగతా 3 వ పేజీలో)

ఇండియా-బంగ్లాల మధ్య దృఢతర స్నేహసంబంధాలు

—ప్రధాని ఆకాంక్ష

ఢాకా, అక్టోబర్ 28— ఉభయ దేశాల ప్రయోజనాల దృష్ట్యా ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య దృఢతర స్నేహసంబంధాలు వుండాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నొక్కి చెప్పారు.

ఢాకా నుంచి వెలువడే బంగాలీ దినపత్రిక "ఇత్తెఫాక్" ప్రత్యేక ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ విధంగా అన్నారు.

ఇండో-బంగ్లా స్నేహ సంబంధాలకు గతి ప్రాతిపదిక పుష్కలమని, అయితే ఉభయులు లేశాలో వున్న లాభ స్వాతంత్ర్యంవల్ల అప్పుడప్పుడు అలజడి తప్పితే చిన్న సమస్యలు కూడా పెద్దవిగా చేసి చూపడం జరుగుతున్నదని, కాని రాతకేడు పరిణామాలు వాటిని అపకారంగా చేయడంలేదని ప్రధాని చెప్పారు.

పరస్పర బరాబర్ ఎత్తుగడ ప్రాధాన్యతను బడేటి అమె చెప్పలేదు. తమ ఢాకా పర్యటనసందర్భంగా గంగాసదీజలాలపంచితేపై ఒక ప్రకటన వెలువడుతుందనడం అతిశయోక్తి మాత్రమేనని, దానికి ఇప్పటికే ఖచ్చిత పరిష్కారం సాధించడం కష్టమని ప్రధాని స్పష్టం చేశారు.

సుమారు 45 సమస్యలపాటు జరిగిన ఇంటర్వ్యూలో ఇండియా అనుసరిస్తున్న విధానం ఇండో-సోవియట్, ఇండో-అమెరికన్ ఇండో-చైనీస్ సంబంధాలు, కాశ్మీర్ సిక్కిం, సి.ఐ.ఎ. ఇండియా వ్యవహారం విషయంపైన ఇచ్చిన సమస్యలను ప్రస్తావించడం జరిగింది.

అమెరికా తమకు అందించిన సంపదపాలలో ఎలాంటి ఆంక్షలు విధించబడలేదని, అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా వైదేశిక విధానాలు అనుసరిస్తున్నారని ఇందిరా గాంధి ఇటీవల చేసిన ప్రకటనలు శ్రీ మిశ్రాలో కలిపివేశారు అని అడిగినప్పుడు, ఆయన ఇలా సమాధానం చెప్పారు. ఈ ప్రకటనలు ఆయనకు తెలియవని, ఆయన ఇలా అనడం ఆయన ఆలోచనలు అయి వుండవచ్చున

1974 అక్టోబర్ 29 మంగళవారం	1974 అక్టోబర్ 30 బుధవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ శు॥ చతుర్దశి: పూర్తి రేవతి: తె॥ 5-35 వర్జ్యం: సా॥ 5-10 నుంచి 6-52 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ శు॥ చతుర్దశి: ఉ॥ 6-19 అశ్వని: పూర్తి వర్జ్యం: రా॥ 2-32 నుంచి 4-19 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ప్రతిభకు ప్రోత్సాహం

ఒక శాస్త్రవేత్త ఘనతను, లేదా ఒక కళా కారుని ప్రతిభను ఒకరు గుర్తించిన తర్వాత మరొకరు గౌరవించడంలో విశేషం లేదు డాక్టర్ హర్‌గోవింద్ ఖొరానాకు మొన్న మనదేశంలో జరిగిన సన్మానాలు ఇట్టివే

ఒకనాడు డాక్టర్ ఖొరానా స్వదేశంలో చిన్న ఉద్యోగమైనా లభించక అల్లాడిపోయారు ఆ తర్వాత ఆయన విదేశాలకు వెళ్ళి తన ప్రతిభా విశేషాలను రుజువు చేసుకున్నారు. ఇప్పుడు నోబెల్ బహుమతి గ్రహీతగా ఆయన స్వదేశానికి చుట్టపు చూపుగా వచ్చి అనేక సన్మానాలను, సత్కారాలను పొందారు. పంజాబ్ యూనివర్శిటీ, మరి పెక్కు సంస్థలు ఆయనను గౌరవించాయి. అఖిలభారత వైద్య శాస్త్రమండలి ఆయనకు ఫెలోషిప్ ఇచ్చి సన్మానించింది. ఆయనకు నీరాజనం పట్టడం ప్రభుత్వం, ఇతర సంస్థలు దాదాపుగా పోటీపడ్డాయి. ఒకప్పుడు తనను తృణీకరించిన దేశంలోనే తనకు ఇప్పుడు లభించిన సత్కారానికి డాక్టర్ ఖొరానా తనలో తాను నవ్వుకొని వుండవచ్చు.

అయితే, మరొక విషయాన్ని కూడా కాదనడానికి వీలులేదు. ఒక్కొక్కరి ప్రతిభ ఒక్కొక్క వాతావరణంలోనే వికసిస్తుంది. ఇందుకు అనేక విధాలైన పరిస్థితులు కలిసి రావాలి దీనికి ఒక ప్రసిద్ధమైన ఉదాహరణ చార్లీ చాప్లిన్. స్వదేశమైన ఇంగ్లండులో ఆయన షూటుకు కూడా గడవని పేదరికంలో మగ్గుతూ, తొలి యౌవనదశలోనే అమెరికా వెళ్ళాడు అక్కడి వాతావరణంలో, అక్కడి పరిసరాలలో ఆయన సృజనాత్మక ప్రతిభ పూర్తిగా వికసించింది. ఆయనకు విశ్వవిఖ్యాతి లభించింది. స్వదేశంలో నే వుండిపోతే ఆయన జీవితం ఏ విధంగా వుండేదో చెప్పలేము. ఎందుకంటే చాప్లిన్ కళాసృష్టికి ఆలంబనమైన చలనచిత్ర పరిశ్రమ అమెరికాలో వలె ఇంగ్లండులో అంతగా వృద్ధి చెందలేదు.

ఇంతేకాదు, డాక్టర్ ఖొరానా తానే స్వయంగా మొన్న చెప్పినట్టు — మనదేశంలో చిన్న ఉద్యోగాలకు ప్రయత్నించిన నాటికి ఆయన పరిశోధన లేవీ చేసి తన ప్రతిభను నిరూపించుకొనలేదు అందువల్ల ఆయన ప్రతిభను తృణీకరించడమన్న ప్రశ్న అప్పటికి ఉదయించకపోవచ్చు. అమెరికాలో విస్కాన్సిన్ యూనివర్శిటీలో ఆయన కొనసాగించిన పరిశోధనల ఫలితంగానే ఆయనకు విశ్వ విఖ్యాతి, నోబెల్ బహుమతి లభించాయి.

ఒకనాడు డాక్టర్ ఖొరానా వున్న స్థితిలో నేడు మరెందరు శాస్త్రవేత్తలు మనదేశంలో వున్నారో తెలియదు. తమ ప్రతిభకు తగిన గుర్తింపులేనివారుండవచ్చు. తమ ప్రతిభ పూర్తిగా వికసించడానికి తగిన వాతావరణం, పరిస్థితులు లేక నిరాశ, నిస్పృహకు లోనౌతున్నవారుండవచ్చు. తమ పరిశోధనలకు తగిన సదుపాయాలు—ఆర్థికంగా, వైజ్ఞానికంగా కూడా—లేని ఖొరానాలు మరెందరో వుండవచ్చు. ఇట్టివారిని—వారు ఇంకా అజ్ఞాతదశలో వుండగానే—గుర్తించి, వారి ప్రతిభావికాసానికి తగిన సదుపాయాలను కల్పించడం మనవైజ్ఞానికి సంసల కర్తవ్యం. ప్రభుత్వ కర్తవ్యం. ఇది జరగకపోవడంవల్లనే పేలాదిగా శాస్త్రవేత్తలు దేశం విడలి అన్యదేశాలను ఆశ్రయించవలసివస్తున్నది. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన వ్యక్తిని గౌరవించడం విశేషం కాదు; ప్రపంచ ప్రఖ్యాతి పొందడానికి అవసరమైన చేయూత నివ్వడమే ఘనత.

త్వరలో ఢిల్లీలో టీచర్ల ప్రదర్శన

కొట్టాయం. అక్టోబర్ 28—అఖిల భారత విశ్వవిద్యాలయ, కళాశాల అధ్యాపక సమాఖ్య అధ్యక్షులు డి.సెంబర్ రెండవ తేదీన ఢిల్లీలో పార్లమెంట్ భవనంముందు పెద్ద ఎత్తున ప్రదర్శన జరపడానికి నిశ్చయించినట్టు సమాఖ్య కార్యదర్శి సత్యవ్రత ప్రొఫెసర్ కె. సి. ఛాకో తెలియజేశారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ సూచించిన జీతాల స్కేళ్ళను అమలు పరచాలని తాము కోరుతున్నట్టు ఆయన చెప్పారు

ఢిల్లీ ప్రదర్శనలో దాదాపు ఎనిమిదేళ్ల నుంచి జీతపట్టు పొందుతున్నవారు పాల్గొనబోతున్నట్టు ప్రొఫెసర్ ఛాకో తెలియజేశారు.

దుకాణాల సిబ్బంది సలహా మండలి : రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 28— రాష్ట్ర స్థాయిలో దుకాణాలు ఎస్టాబ్లిషుమెంట్సులో పనిచేసే గుమస్తాలు, కార్మికుల సంక్షేమానికి ఒక సలహా మండలిని ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నిశ్చయించింది.

రాష్ట్ర దుకాణాల ఉద్యోగుల సమాఖ్య 18 వ వార్షికోత్సవాలలో కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య పాల్గొంటూ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించారు.

నిన్న ఇక్కడ ఆంధ్ర సారస్వత పరిషత్ ఆవరణలో జరిగిన ఈ ఉత్సవాన్ని కేంద్ర పౌర సరఫరాల శాఖ ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి ప్రారంభించారు.

కార్మిక మంత్రి, ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ సలహామండలికి అవసరమైన నియమ నిబంధనలు రూపొందించేందుకు నలుగురు దుకాణ యజమానులప్రతినిధులు, నలుగురు గుమాస్తా ప్రతినిధులు, ముగ్గురు శాసనసభ్యులతో ఒక కమిటీనివేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించుకున్నట్టు తెలిపారు.

జిల్లా స్థాయిలోకూడా "ఇంప్లిమెంటేషన్ కమిటీ" వేయాలన్న ఆలోచన వున్నదని కూడా మంత్రి తెలియచేశారు.

దుకాణాలలో యజమానుల రహస్యాలు, దొంగ లెక్కలు గుమాస్తాలకు తెలిసి వున్నంతగా మరెవరికి తెలియవు. చాలా లీలకమైన సానంలో మీద వున్నారు. అందువల్ల యజమానుల సరసుల దాచిపేతను కలీని, దొంగ వ్యాపారాన్ని ప్రభుత్వానికి తెలిపే బాధ్యతను గుమాస్తాలు తీసుకోవాలి అని కార్మిక మంత్రి విజ్ఞప్తి చేశారు.

యజమానులవల్ల గుమాస్తాల ఉద్యోగం పోతే ప్రభుత్వం అలాంటి వారికి ప్రత్యామ్నాయ మార్గాలను చూపుతుందని కార్మిక మంత్రి శ్రీ అంజయ్య హామీయిచ్చారు.

కార్మికుల హక్కులను కాపాడేందుకు, సంక్షేమానికి అవసరమైతే చట్టాలను సవరించేందుకు కూడా ఈ ప్రభుత్వం వెనుకాడదు అని కార్మిక మంత్రి పేర్కొంటూ ఈ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక శాంతిని కోరుతున్నదని అదేవిధంగా కార్మికులు సమ్మెలు చేసే హక్కువున్నా హింసా మార్గాన పోతే సహించదు అని హెచ్చరించారు.

తొలుత కేంద్ర ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి ఉత్సవాలను ప్రారంభిస్తూ పారిశ్రామిక రంగంలోని కార్మికులను వ్యవసాయ రంగంలోని కార్మికులలో వున్న పోరాట శక్తిని దుకాణాలలోను ఎస్టాబ్లిషుమెంట్లలోను పనిచేసే గుమాస్తాలు, తదితర ఉద్యోగులు అలవర్చుకోవాలని, అపుడే హక్కులను కాపాడుకోగలరని ఉద్బోధించారు.

సమాఖ్య అధ్యక్షులు శ్రీ పి. వాసుదేవ్ ప్రసంగిస్తూ అఖిలభారత స్థాయిలో గుమాస్తాలకు కనీస వేతనాలను నిర్ణయిస్తూ ఒక ఆర్డినెన్సు జారీచేయాలని సూచించారు.

సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ ఎ. హనుమంతరావు మాట్లాడుతూ గుమస్తాలకై చేసిన చట్టాలను అమలుపర్చడంలో ప్రభుత్వం శ్రద్ధవహించినపుడే చట్టాల విలువ పుంటుందని అన్నారు.

కనీస వేతన చట్టం పదిమంది గుమస్తాలువున్న దుకాణానికి వర్తిస్తుందన్న నియమం వుండడంవల్ల రాష్ట్రంలో ఏడెక్కడ దుకాణం ఈ పరిధికిందికి రాదని, అలాంటప్పుడు ఈచట్టం తీసుకువచ్చి లాభం ఏమిటి అని ప్రశ్నిస్తూ, దానిని సవరించవలసిన అవసరం వున్నదని అన్నారు.

ప్రముఖ కార్మిక నాయకుడు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ, సమాజ వ్యవస్థను ఆర్థిక విధానాన్ని సమూలంగా మార్చుటకు ట్రేడ్ యూనియన్ల ప్రాముఖ్యతను వివరించారు

షాపు ఎస్టాబ్లిషుమెంట్సు చట్టంలోని గ్రాట్యూటీ సౌకర్యం అందరికి వర్తింపచేయాలని, వేతనాలకు సంబంధించిన న్యాయ పరిష్కారాలకు సిటీ సివిల్ కోర్టుకు సంబంధించినదై వుండాలని, చట్టం సక్రమంగా అమలుపరచుటకు పంచాయ న్యాయస్థానాలు నెలకొల్పాలని కోరుతూ సమావేశంలో తీర్మానాలు చేశారు.

పంచాయతీరాజ్ చట్టం సవరణ బిల్లుపై చర్చకు అసెంబ్లీ సమావేశం

శాసనసభ్యుడు శ్రీ చీరటి పరశురామనాయుడు సూచన

హైదరాబాద్, అక్టోబరు 28—పంచాయతీరాజ్ చట్టంలో సమూలమైన మార్పులు తెచ్చేందుకై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు రాష్ట్ర శాసనసభకు నిర్ణీత కాలానికి ముందుగా సమావేశపర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రోగ్రెసివ్ డెమొక్రాట్స్ గ్రూప్ నాయకుడు శ్రీ సిహెచ్. పరశురామ నాయుడు మొన్న ఒక ప్రకటనలో సూచించారు.

శాసన సభలో బిల్లును ప్రతిపాదించి, దానిని జాయింట్ సెలెక్ట్ కమిటికి పంపి సమావేశాలు జరుగుతున్న కాలంలోనే కమిటి నివేదికను తెప్పించుచుంటే సరిపోతుందని ఆయన అన్నారు.

చట్టం లూప్‌లపై ఇదివరకే శాసనసభ సమగ్రంగా రెండుసార్లు చర్చించడం జరిగింది. ప్రస్తుతం మిగిలింది చట్టం చేయడమేనని ఆయన అన్నారు.

భద్రావతిలో ప్రభుత్వ యాజమాన్యాన గల మైసూర్ ఇనుము, ఉక్కు ఫ్యాక్టరీ తన ఉత్పత్తులను మధ్య ఆసియా దేశాలలో హార్కెట్ల కొసం అన్వేషిస్తున్నట్టు బెంగుళూరు వార్త.

న్యూయార్క్‌లో వేలాది పోర్టోరికన్ల ప్రదర్శన

రహస్య ఓటింగ్ స్వాతంత్ర్యం కోరుతూ

న్యూయార్క్, అక్టోబరు 28—అమెరికా సంచితమైన కరేబియన్ దీవికి స్వాతంత్ర్యం కావాలని కోరుతూ సన్న ఇక్కడ వేలాదిమంది పోర్టోరికన్లు అత్యంత ఉత్సాహంతో పెద్ద ప్రదర్శన జరిపారు.

మడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న 15 వేల మందికి పైగా ప్రజలు అంబులా దేవిస్. కరాకాలీ ఆనెపాంతాలో సహా పలువురు వామపక్ష నాయకుల ప్రసంగాలు విన్నారు. పోర్టోరికన్ స్వాతంత్ర్యోద్యమానికి తమ సంపీభావాన్ని ఆ వక్తలు ప్రకటించారు.

సాయుధ ఖైదీలచే ఇద్దరు స్త్రీ నిర్బంధితుల విడుదల

దిబోగ్, అక్టోబర్ 28—నలుగురు సాయుధులైన ఖైదీలు తమ నిర్బంధంలో వుంచబడుతున్న 19 మందిలో ఇద్దరు స్త్రీలను వదలివేశారు.

గత శనివారంనాడు నలుగురు ఖైదీలు వీరిని నిర్బంధించారు దీనితో ఇప్పుడు నిర్బంధంలో వున్న 17 మందిలో 11 ఎళ్ళ బాలుడు, ఇద్దరు స్త్రీలు కూడా వున్నారు.

స్త్రీలను, పిల్లలను వదలివేస్తేగాని చర్చలు జరపబోనని దమ్ ప్రభుత్వం ప్రకటించింది. దమ్ జైలులోవున్న రెండవ పాలస్తీనా గెరిల్లాను తమ వద్దకు తేలాలని, చర్చలలో పాల్గొనేందుకు అరబ్ దౌత్యవేత్తను రప్పించాలని ఖైదీలు కోరుతున్నారు.

"తెలుగు జాతికి, భాషకు మంచి పేరు తీసుకురావాలి"

బాలల సదస్సులో ముఖ్యమంత్రి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28 — తెలుగు రాష్ట్రం ముఖ్యంగా బాలలు ఏ రాష్ట్రంలో వున్నా తెలుగు జాతికి, తెలుగు భాషకు మంచి పేరు తెచ్చే విధంగా ప్రవర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మొన్న సాయంత్రం బాలబాలికలను ఉద్బోధించారు.

రాష్ట్ర సమైక్యత కాపాడేందుకు కేవలం రాజకీయ పద్ధతుల్లనే కాకుండా భావద్వారా సమైక్యతను కాపాడే ఉద్దేశంతో తెలుగు ఉత్సవాలు జరపడం జరుగుతుందని ముఖ్యమంత్రి వివరించారు.

మొన్న సాయంత్రం కేశవ మెమోరియల్ పాఠశాల ఆవరణలో గత నాలుగు రోజులుగా జరిగిన అఖిల భారత తెలుగు బాలల మహోత్సవాల ముగింపు సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న యువతీ యువకులను చూస్తుంటే భవిష్యత్తు భయంవేస్తుంది. అందువల్ల బాల బాలికలను క్రమశిక్షణతో కూడిన పౌరులుగా తయారుచేయడం మంచి విజ్ఞానవంతులుగా చేయడం బాల అవసరమని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు.

అందుకే ఇలాంటి ఉత్సవాలు జరుపుతున్నామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తెలిపారు.

సభకు రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు అధ్యక్షత వహించారు.

కడచిన నాలుగురోజులుగా బాలానంద సంఘం ద్వారా తెలుగు బాలలకై కృషి చేస్తున్న రేడియో అన్నయ్య, రేడియో అక్కయ్య శ్రీ న్యాపతి రాఘవరావు, శ్రీమతి న్యాపతి కామేశ్వరులను ముఖ్యమంత్రి సూతన వస్త్రాలు, చందన తాంబూలాదులతో సత్కరించారు.

వివిధ బాల సంఘాల తరఫున వారికి మాలలు సమర్పించారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ న్యాపతి రాఘవరావు, శ్రీమతి న్యాపతి కామేశ్వరి ఉచితరీతిని సమాధానం చెబుతూ తమకు జరిగిన ఈ సన్మానం తెలుగు బాలల తలిదండ్రులకు సన్మానమని అన్నారు.

సభాధ్యక్షులు శ్రీ రాజమల్లు ప్రసంగిస్తూ బాలబాలికలు ఏ ప్రాంతానికి చెందినవారైనా మనమంతా ఒక్కటేనని, మనం భారతీయులమనే భావం కలిగించాలని చెబుతూ దేశసమైక్యతను కలిగించే విధంగా బాల బాలికల కొరకై అఖిల భారతంలో ఒకే స్థాయిలో పాఠ్య గ్రంథాలుండాలని ఆయన సూచించారు.

తొలుత ఉత్సవాల అధ్యక్షుడు సంఘ అధ్యక్షులు, విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు స్వాగతం చెబుతూ గత మూడు రోజులలో జరిగిన ఉత్సవాల గురించి సమీక్షించారు.

ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, ఖరగ్‌పూర్, మదనపురం, మద్రాసు, బెంగుళూరు మొదలగు దూర ప్రాంతాలనుంచి 150 మంది తెలుగు బాల ప్రతినిధులు, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి 700 మంది ప్రతినిధులు ఎంతో ఉత్సాహంగా ఉత్సవాలకు హాజరై వాటి కార్యక్రమాలలో పాల్గొన్నారని తెలియచేశారు.

అధికార భాషాకమిషన్ అధ్యక్షుడు శ్రీ బాలిలాల్ మాట్లాడుతూ పిల్లలలో దేశభక్తిని, తెలుగుతనాన్ని పాదుకొలపడానికి పెద్దలైనవారు కృషిచేయాలని, తెలుగును సుస్థిరంచేయాలని, అందుకు కావలసిన భావావేశం తెచ్చుకోవాలని ఉద్బోధించారు.

రిపోర్టర్ సత్యం

సారీ. ఎయిర్ ఇండియా యానిఫారాలను తాకట్టు పెట్టుకుని డబ్బు ఇచ్చే పద్ధతి మేము పెట్టుకోలేదు.

సంగ్రహ వార్తలు

1969 నాటి ఘటనపై ఎడ్వర్డ్ కెనెడీ వివరణ

బోస్టన్, అక్టోబర్ 28—చప్పాక్విడిక్ దీవిపై 1969 లో జరిగిన సంఘటన అనంతరం తన వైఖరి చాలుపరిశుద్ధమైనదని, సమర్థనీయం, క్షమార్హం కాదని కెనెడీ ఎడ్వర్డ్ కెనెడీ బోస్టన్ గ్లోబుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు.

ఆనాటి సంఘటనలో ఆయనతోడాటు వున్న యువతి చనిపోయింది.

హానోయ్ ప్రతినిధివర్గంలో చౌ ఎన్-లై సమావేశం

లోర్వో, అక్టోబర్ 28— ఉత్తర వియత్నాం ప్రధాన్యం ఆర్థిక వ్యవహారాల ప్రతినిధివర్గంలో చైనా ప్రధాని చౌ ఎన్-లై నిన్న సమావేశం జరిపారు. చౌ ఎన్-లై ఇంకా అనుమతిలో చికిత్స పొందుతూనే వున్నారని పీకింగ్ అధికార వార్తాసంస్థ హిషిన్ హువా ప్రకటించింది.

పాకిస్తాన్ మాజీ ప్రధాని సతీమణి దారుణ హత్య

ధాకా, అక్టోబర్ 28— పాకిస్తాన్ మాజీ ప్రధాని మహ్మదాలీ భార్య బేగం హమీదా మహ్మదాలీ మొన్న గుర్తుతెలియని కొందరు వ్యక్తులు హత్యచేసినట్టు పోలీసులు ప్రకటించారు.

ఆమె వయస్సు 68 సంవత్సరాలు.

శ్రీలంక ప్రధాని ఇరాన్ పర్యటన

కొలంబో, అక్టోబర్ 28— శ్రీలంక ప్రధాని విరిమావో ఇరాన్‌లో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం నిన్న బయలు దేరారు.

సాంఫెన్ సమీపంలో యుద్ధం

సాంఫెన్, అక్టోబర్ 28— సాంఫెన్‌కు పశ్చిమంగాను నైఋతి దిశలోను రెండు చోట్ల పెద్ద ఎత్తున పోరాటం ప్రారంభమైంది.

ఆరుకోట్ల టన్నుల మేరకు ఆహారధాన్యాల నిల్వలు

—ప్రతిపాదనకు అమెరికా సుముఖత

వాషింగ్టన్, అక్టోబరు 28— ప్రపంచ ఆహార కొరత పరిష్కారంలో తోడ్పడడానికి మూడు నుంచి అయిదోళ్ల టన్నుల ఆహారధాన్యాల నిల్వ చేయాలన్న ప్రతిపాదనకు అమెరికా సుముఖంగా వుందని అమెరికా వ్యవసాయ శాఖ మంత్రి ఎర్ల్ బట్జ్ నిన్న తెలియజేశారు

అయితే, గతంలో ప్రపంచ ఆహార ధాన్యాల నిల్వలకు అమెరికా కెనడాలు ఎక్కువగా తోడ్పడినవని, ఇంక అవి అదనంతా మోయలేవని ఆయన హెచ్చరించారు.

రోమ్‌లో సదస్సు అయిదవ రోజునుంచి ప్రపంచ ఆహార సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ప్రపంచ ఆహార మహాసభ ఇతర దేశాలను ప్రపంచ నిల్వలను తోడ్పడానికి మార్గాలను ఆలోచించడానికి తమ దేశం గట్టిగా ప్రోత్సహిస్తుందని ఆయన తెలియజేశారు.

టెలివిజన్ ఇంటర్వ్యూలో శ్రీ బట్జ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం విదేశాలకు చేయవలసిన ఆహార సహాయం తమ దేశం చేయడం జరుగుతుందని, తన నిల్వలనుంచి గాక, ప్రపంచ మార్కెట్టులో కొని అయినా సప్లయి చేస్తుందని ఆయన చెప్పారు.

హిందూమహాసముద్ర దేశాలభద్రతకు కామన్వెల్త్

—ఇరాన్ షా విజ్ఞప్తి

న్యూయార్క్, అక్టోబర్ 28—హిందూ మహాసముద్రానికి చెందిన దేశాల కామన్ వెల్తును ఏర్పాటు చేయాలని ఇరాన్ షా కోరారు. అది ఆ ప్రాంతదేశాల సంయుక్త ఆర్థిక సంస్థగానేకాకుండా, భద్రత పరమైనదిగా కూడా వుంటుందని ఆయన అన్నారు.

టైమ్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో షా తన విషయం చెప్పారు.

ఆ విధంగా ఏర్పాటుజేసే హిందూమహాసముద్రపు దేశాల ఆర్థిక ఏర్పాటులోగాని, కామన్ మార్కెట్టులోగాని, కామన్ వెల్తులోగాని చివరకు ఆర్థికేతరమైనదిగా కూడా వుంటుందని ఆయన చెప్పారు. కాని ఇప్పుడు పోర్చుగల్ సమస్య, దక్షిణాఫ్రికాలో కొంత సమస్య వుండడంవల్ల అక్కడి పరిస్థితులు స్పష్టంగా లేవని ఇరాన్ షా అన్నారు.

హిందూమహాసముద్రంలో అగ్రరాజ్యాలు ఉనికిని గురించి మాట్లాడుతూ "ఆర్థికంగా, రాజకీయంగా వారు ఎంతగా వున్నప్పటికి, సైనికంగా మాత్రం అమెరికా, సోవియట్ యూనియన్‌లు హిందూమహాసముద్రంలో వుండకూడదని కోరడానికి, వారి అవసరం అక్కడలేదని. ఆ ప్రాంత ప్రజలమైన మనకు భద్రత. సహకార విషయాలలో ఒక అవగాహనవుండని, అటువంటి భద్రతకు హామీ మార్గాలు తెలుసునని వారికి మనం చెప్పాలి" షా అన్నారు

ఇప్పుడు మనం వేస్తున్న నడకంవల్ల అయిదు సంవత్సరాల కాలంలో, ప్రపంచంలోని అణ్వాయుధాలు లేని సైన్యాలలో అగ్రభాగంలో ఉంటామని తాను భావిస్తున్నట్టు షా చెప్పారు అయిల్ అణ్వాయుధ దేశాలుగా తయారు కాబోవడంలేదని ఆయన అన్నారు.

సౌదీ అరేబియా అరమ్‌కో పూర్తిగా స్వాధీనం చేసుకుంటుందని భావిస్తున్నాడు. ప్రపంచ పెట్రోలు ధర బ్యారల్‌కు 1.10 డాలర్లు కనీసం పెరగవచ్చునని ఆయన అన్నారు.

ద్రవ్యోల్బణం అరికట్టడానికి గాని కమ్యూనిస్టేతర ప్రపంచం భావించడం లేదని. అందువల్లనే పెట్రోలు ధరలను, ఇతర వస్తువుల ధరలకు మధ్య సంబంధం ఏర్పాటు చేయాలని వారు కోరడంలేదని షా విశ్వసిస్తున్నట్టు షా చెప్పారు.

గాంధీజీపై రచనల వివరణ గ్రంథం

న్యూఢిల్లీ, అక్టోబరు 28— మహాత్మా గాంధీపై వచ్చిన పుస్తకాలను గురించి తెలిపే వివరణగ్రంథాన్ని గాంధి శాంతిసంస్థ చైర్మన్ శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నిన్న ఆవిష్కరించారు

కోట్లాది బలహీనవర్గాల ప్రజల ఉద్ధరణకు పాటుపడిన గాంధీజీ కృషిని తెలిపే గ్రంథాలు పెక్కు వెలువడినప్పటికీ ఇంకా గ్రంథాలు రావలసి వున్నదని శ్రీ దివాకర్ ఈ సందర్భంగా అన్నారు.

కేంద్ర సమాచార శాఖ గాంధీజీ రచనల నుంచి ఎన్నికచేసిన భాగాలతో 50 సంపుటాలను ప్రచురించింది. మరి 30 రానున్నాయి.

సోవియెట్ యూనుల సమస్య: అమెరికా ప్రకటనలపై బ్రెజ్నెవ్ ఆగ్రహం

న్యూఢిల్లీ అక్టోబరు 28—తమ యూదుల వలస విషయమై సోవియెట్ యూనియన్ ఇచ్చినట్టుగా చెబుతున్న హామీలను అమెరికాలో వెల్లడించడంవల్ల సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ అధినేత శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్ ఇక్కడ అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్‌తో చర్చలు జరిపినప్పుడు తన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేసినట్టు తెలియచ్చింది.

అమెరికాలో మరింత లాభదాయకమైన వరతుంపై వాణిజ్యం ఒడబడిక కుదుర్చుకొనడం సాధ్యమైతే, విదేశాలకు వలస వెళ్ళే సోవియెట్ యూదులపై ఆంక్షలను సడలించగలమని సోవియెట్ యూనియన్ హామీ నిచ్చినట్టు అక్టోబరు 18 వ తేదీన సెనెటర్ హెన్రీ జాక్సన్ చేసిన ప్రకటనపట్ల శ్రీ బ్రెజ్నెవ్ తీవ్ర నిరసన వెల్లడించినట్టు డాక్టర్ కిసింజర్‌తోపాటు మాస్కో సందర్శించిన అమెరికన్ విలేకరులు తెలియజేశారు.

ఎదుగు బొదుగు లేని బందరు పట్టణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కృష్ణాజిల్లాకు ముఖ్యపట్టణమైన బందరు పట్టణం ఎదుగుబొదుగు లేకుండా 110 సంవత్సరాలనాడు వచ్చిన తుఫానుకుముందు ఎలావున్నదో తుఫాను వచ్చిన తర్వాత కూడా అలాగేవుంది.

బందరు పురపాలక సంఘం వచ్చే మంత్రికి, పోయేమంత్రికి బందరు రేవును అభివృద్ధిపరచమని కోరుతూ పౌర సన్మానాలు చేయడం, సన్మానం పొందిన మంత్రులు బందరు రేవును అన్నివిధాల అభివృద్ధిపరచుస్తామని వాగ్దానాలు చేయడం కాటికాయింత అక్షరాలతో పత్రికలలో ప్రచురింపబడడం, అవి అందరు చదవడం పరిపాటే రేవు అభివృద్ధి లేదు. విదేశీ స్టీమర్లు బందరు రేవుకు రావడమూలేదు. బందరు రేవు అభివృద్ధి ఒక గారడీ అయిపోయింది.

సన్మానాలకు సమాధానంగా రేవును అభివృద్ధి పరుస్తామని చెప్పిన మంత్రుల మాటలను బందరు ప్రజలు ఇకముందు నమ్మరు.

ఇదివరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రులుగా వ్యవహరించిన బాల మంది బందరు విద్యానిలయమని. విశ్వవిద్యాలయం ఇక్కడ నెలకొల్పుతామని చెప్పారు. అదీ అలాగే అయిపోయింది ఏదైనా పట్టువట్టి గట్టిగా కృషి చేయాలనుకున్న ప్రజాప్రతినిధులు బందరులో కదుపయ్యోరనుకోవాలి తప్ప ఎవరిని నిందించినా ప్రయోజనం శూన్యం.

ట్రాఫిక్ నిబంధనలు

బందరు పట్టణ అభివృద్ధి మాట అలావుంచి రోడ్లు మీద పోలీసు ట్రాఫిక్ నిబంధనలు పరిశీలిస్తే అందరికి తెలిసిన విషయమే రోడ్డుకు ప్రక్కగా ఒక్కరు కూడా నడవరు. అందరు రోడ్డుమీదనే నడుస్తారు. పేరుకు ట్రాఫిక్ పోలీసులు రోడ్డుమీద నిలబడి వుంటారు ప్రక్కన నడవండని కూడా అనరు.

ఒక వేళ పోలీసులు రోడ్డుప్రక్కన నడవమని అన్నా నడవడానికి వీలులేని పరిస్థితి. పేవ్‌మెంట్లమీదే దుకాణాలు, షాపులముందు, హోటళ్ళముందు వందలాది సైకిళ్ళు. పేవ్‌మెంట్లు దుకాణాలతో, సైకిళ్ళతో అడ్డంవుంటే పేవ్‌మెంట్లమీద ప్రజలు ఎలా నడుస్తారు?

బందరు ప్రధాన వీధి మీదనే అన్ని పెద్ద షాపులు. సినిమాహాళ్ళు, మార్కెట్టు వున్నాయి. ఉదయం 11 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటలనుంచి రాత్రి తొమ్మిది గంటలవరకు విపరీతమైన రద్దీగా వుంటుంది. వాహనాలు, మనుషులు రోడ్డుమీదనే నడవాలి. సైకిలు నడిపించుకు వెళ్ళడం తప్ప జనసమూహాన్ని దాటించు

బందరు లేఖ

కుంటూ తొక్కడం చాల కష్టంగావుంటుంది సిటీబస్సులు. లారీలు, ఆర్.టి.సి. బస్సులు, చిన్నకార్లు జనాన్ని తప్పించుకుంటూ, హారన్ మ్రోగిస్తూ నిదానంగా వెళ్ళవలసిన ప్రాణాలు దక్కుతున్నాయి. లేకపోతే వీజయవాడకు తీసిపోదు, అన్ని ప్రమాదాలే, అన్ని మరణాలే అయ్యేవి.

పేవ్‌మెంట్లు ఖాళీచేయించి దుకాణాలు హోటళ్ళు, ముందు సైకిళ్ళు పెట్టకుండా చేస్తే పేవ్‌మెంట్ల మీద మనుషులను నడిపించే విధంగా ట్రాఫిక్ పోలీసు శాఖవారు కుంటే సమస్య పరిష్కారం కాగలదు.

దోమల—దొంగల చెడద

ప్రపంచంలో దోమజాతి ఎన్ని రకాలు వున్నాయో బందరు పట్టణంలో అన్ని రకాలు లభిస్తాయి రీసెర్చిచేసే శాస్త్రవేత్తలకు ఎంతగానో ఉపకరిస్తాయి.

సామాన్య మానవులకి తిండివున్నా లేకపోయినా కంటినిండా నిద్ర కూడా లేకుండా పోయింది దోమలసమస్య ఈనాటిదికాదు బందరులో దోమలు ఎక్కువగా వున్నాయని తెలిసి కాశీవిశ్వేశ్వరావుకమిటి ఇక్కడ ప్రియనేజీ పథకం రాష్ట్రంలో ప్రప్రథమంగా అమలు జరపాలని సిఫారసుచేసింది దాన్ని అవతల పారవేశారు

పట్టణమంతా ముడుగుడుతో పేరుపోయి వుండడంవల్ల ఈ దోమలకు శాశ్వత నిలయమైపోయింది పట్టణం. ఈ మధ్య కురిసిన భారీవర్షాలకు ముడుగుడు కొట్టుకుపోయినా దోమలుమాత్రం పోవడంలేదు బందరు ప్రజల రక్తాన్ని పీల్చుతూ అరగింపడం వాటికి అలవాటై ఎక్కడికీ వెళ్ళలేకపోతున్నాయి

దోమల దాడితో నిద్రలేకుండావున్నా ఎప్పుడో తెల్లవారుజామున నిద్ర వస్తే కళ్ళు తెరిచేటప్పటికి ఎదో వీధులో "కాంగ తనం" అనే కబురు తెలుస్తుంది దోమల దాడితో, దొంగల దెబ్బతో కంటికి కునుకు దూరమయినందుకు దూరం అయ్యింది.

బందరు పట్టణానికి ప్రియనేజీ పథకం వస్తేతప్ప దోమల దాడినుంచి విముక్తి పొందడం కష్టం.

కర్యూలు పెరిగాయి

కిర్సనాయిలు పూర్తిగా లభ్యం కావడం లేదు. కిర్సనాయిలకు వందదారకు. కండ్రోలు

సుహృద్భావ సంబంధాల పెంపుదలకు ఇండియా, అమెరికాల కృతనిశ్చయం

న్యూఢిల్లీ విందులో కిసింజర్, శ్రీ చవాన్‌ల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 27— ప్రపంచంలోని పెద్ద ప్రజాస్వామిక దేశాలైన తమ రెండు దేశాల మధ్య పరిపక్వతచెంది, వ్యూహాత్మక దృష్టిలో సమ్యగ్భావంలో కూడిన కొత్త సంబంధాలను ఏర్పరచుకొనడానికి గతంలో ఏర్పడిన అపోహలను తొలగించుకొనడానికి ఇండియా, అమెరికాలు నేడు నిర్ణయించుకున్నాయి.

భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్, అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ రెండు దేశాల మధ్య వాణిజ్యం, సైన్సు, టెక్నాలజీ, విద్య, సంస్కృతితో సహా పెక్కు రంగాలలో సహకారాన్ని పెంపొందించుకొనాలన్న అభిలాషను వ్యక్తంచేశారు.

భారత దేశాన్ని సందర్శిస్తున్న కిసింజర్ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ చవాన్, డాక్టర్ కిసింజర్‌లు ఇరువురు ప్రసంగిస్తూ పైవిధంగా పేర్కొన్నారు.

డాక్టర్ కిసింజర్ అందరు సహవాసం చెబుతూ.ఇండియాలో పాత స్నేహాన్ని పునరుద్ధరించుకొనడానికి గతంలో ఏర్పడిన అభిప్రాయభేదాలను తొలగించడానికి కొత్త సంబంధాలను నెలకొల్పడానికి తాను ఇండియా సందర్శించాలన్న ఆహ్వానాన్ని అంగీకరించినట్టు తెలియచేశారు.

గౌరవం ఇచ్చిపుచ్చుకునే రీతిలో సంబంధాలు

శ్రీ చవాన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 27— అమెరికా ఇండియాల మధ్య విభేదాలు లేవు అని చెప్పడం వ్యర్థం అయినప్పటికీ, సమానత్వం పరస్పర గౌరవం, ఉభయ దేశాల ప్రయోజనాల ప్రాతిపదికపై రెండు దేశాల మధ్య దీర్ఘకాలమైన, నిర్మాణాత్మకమైన సంబంధాలు ఏర్పాటుచేసుకోవలసిన అవసరాన్నిపేము ఉభయులం గుర్తించాము" అని భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నే డిక్కడ చెప్పారు.

భారతదేశాన్ని సందర్శిస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ గౌరవార్థం నేటి రాత్రి ఏర్పాటుచేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ చవాన్ పైవిధంగా చెప్పారు.

అప్పుడప్పుడు అభిప్రాయ భేదాలు ఏర్పడుతూవున్న, అన్ని సమయాలలోను, [illegible]లలోను రెండు దేశాల మధ్య [illegible]లు జరుపుకొంటూ అనితర [illegible] సంబంధాలను కొనసాగించు[illegible]న్నాయని విదేశాంగ మంత్రి చెప్పారు.

భవిష్యత్తులో కూడా సదవగాహన పెంపొందించుకునేందుకు, అంతర్జాతీయ శాంతి, పురోగతులను పెంపొందించేందుకు ఇది ఒక ఆధారంగా వుండగలదని కూడా ఆయన అన్నారు.

"వాణిజ్యం, సైన్సు, టెక్నాలజీ, విద్య, సంస్కృతి వంటి పెక్కు రంగాలలో ఇండియా, అమెరికాల మధ్య సహకారాన్ని పెంపొందించాలని మేము కోరుతున్నాం." అని శ్రీ చవాన్ చెప్పారు.

కిసింజర్ సమాధానం

ఎంతో కాలంగా వున్న స్నేహాన్ని పునరుద్ధరించుకొనడానికి, లోగడ వున్న అభిప్రాయభేదాలను తొలగించి, కొత్త సంబంధాలను ఏర్పరచుకొనడానికి తాను ఇండియాకు వచ్చినట్టు డాక్టర్ హెన్రీ కిసింజర్ నేటి రాత్రి పేర్కొన్నారు.

భారత విదేశాంగ మంత్రి శ్రీ చవాన్ ఏర్పాటుచేసిన విందులో మాట్లాడుతూ డాక్టర్ కిసింజర్, పెక్కు ఉమ్మడి లక్ష్యాలను కలిగివున్న ప్రపంచంలోని రెండు పెద్ద ప్రజాస్వామిక దేశాల మధ్య గట్టి సంబంధాలను ఏర్పరచడానికి నేను ఇక్కడికి వచ్చాను అని అన్నారు.

కొన్ని అంశాలపై ఈ రెండు ప్రజాస్వామ్య దేశాలకు కొన్ని అభిప్రాయభేదాలు వున్నా, శాంతి, అభివృద్ధి, సహకార ప్రపంచంలో వాటికి ఉమ్మడి ప్రయోజనాలు కలిగివున్నాయని అన్నారు.

భారత ఉపఖండంలోని శాంతి వ్యవస్థ, ప్రపంచంలోని పెక్కు ఇతర ప్రాంతాలలో శాంతి, సుస్థిరతలను కాపాడే విషయంలో కీలకమైన పాత్ర వహించగలదని డాక్టర్ కిసింజర్ పేర్కొన్నారు.

సిమ్లా ఒప్పందాన్ని అమెరికా గట్టిగా బలపరుస్తున్నదని ఆయన అన్నారు.

కిసింజర్ సతికి శ్రీ చవాన్ ఆహ్వానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27— ఇండియాను మరొకసారి సందర్శించి, మరింత ఎక్కువగా దేశాన్ని చూడవలసిందని డాక్టర్ హెన్రీ కిసింజర్ సతీమణి శ్రీమతి నాన్సీ కిసింజర్‌ను భారత విదేశాంగ మంత్రి శ్రీ చవాన్ ఆహ్వానించారు.

సి. పి. ఐ. ప్రదర్శనలు

డాక్టర్ కిసింజర్ విమానాశ్రయంనుంచి రాష్ట్రపతి భవనానికి మోటారు కారులో వెడుతున్నప్పుడు దారిలో 200 మంది సి. పి. ఐ కార్యకర్తలు అమెరికా వ్యతిరేక నినాదాలు చేస్తూ ప్రదర్శనలు జరిపారు.

"అలెండీ హంతకుడు కిసింజర్ డౌన్ డౌన్" అని ప్రదర్శకులు నినాదాలు చేశారు. "భారత స్వతంత్ర విధానానికి ప్రబల శత్రువు కిసింజర్" "హిందూమహాసముద్రంలో అమెరికాస్థావరాలనిర్మాత కిసింజర్" అని వ్రాసి వున్న అట్టలను వారు ప్రదర్శించారు.

విమానాశ్రయం నుంచి ఒక అర కిలోమీటరు పొడుగునా ప్రదర్శకులు వరుసగా నిలబడ్డారు. 15 కిలోమీటర్ల మార్గం పొడుగునా భద్రత ఏర్పాట్లు పటిష్ఠంగా జరిగాయి.

కిసింజర్ ప్రసంగం

విమానాశ్రయం వద్ద కిసింజర్ ఈ విధంగా ఉపన్యసించారు: "విదేశాంగ మంత్రిగా భారత దేశాన్ని సందర్శించడం నాకిది మొదటి సారి. అయితే,నేను లోగడ పెక్కు వర్యాయాలు ఇక్కడికి వచ్చాను. పాత స్నేహితులను కలుసుకొనడానికి వచ్చాను. కడచిన ఒక ఏడాదిగా భారత దేశం,అమెరికాల మధ్య సంబంధాలు బాగా మెరుగయ్యాయి.

"ప్రపంచంలోని పెద్ద ప్రజాస్వామ్య దేశాలైన ఈ రెండు దేశాలు ఎన్ని ఉమ్మడి ప్రయోజనాలను గుర్తిస్తూ, పెరుగుతున్న అనేక అంశాలపై పరస్పరం అభిప్రాయాలను తెలియచేసుకున్నాయి. దీనిని మరింతగా కొనసాగించడానికి భారత ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని నేను అంగీకరించాను.

"ప్రధానితో, ఇతర మంత్రులతో నేను జరపనున్న చర్చలపై చాలా ఆశలు వుంచుకున్నాను.

"ప్రపంచం పెక్కు ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమయంలో నేను ఇక్కడికి వచ్చాను. న్యాయం, శాంతి, సహకారం, ప్రాతిపదికగా కొత్త అంతర్జాతీయ విధానం ఏర్పాటు చేసుకునేందుకు తాను ఇండియాకు వచ్చినట్టు డాక్టర్ హెన్రీ కిసింజర్ నేటి రాత్రి పేర్కొన్నారు.

"మీరిచ్చిన సాదరపూర్వకమైన స్వాగతానికి నేను కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. నేను ఈ దేశం పరిచయ్యే సమయానికి ఇప్పటికే రెండు దేశాల మధ్య బలంగా వున్న స్నేహసంబంధాలు మరింత దృఢతరం కాగలవన్న ఆశాభావం నాకున్నది."

పాలస్తీనా గెరిల్లా సంస్థ ప్రతినిధి హెచ్చరిక

రబాత్, అక్టోబర్ 28—జోర్డాన్‌తో శాంతి సదుపన్యకోసం జరుగుతున్న అరబ్ శిఖరాగ్ర సభ ప్రతిపాదనను పాలస్తీనా గెరిల్లా సంస్థ ప్రతినిధి యాసర్ అర్ఫాత్ తిరస్కరించారు. తత్ఫలితంగా త్వరలోనే ప్రవాస ప్రభుత్వం ఏర్పాటు చేయగలమని ఆయన హెచ్చరించారు.

పాలస్తీనా ప్రజల తరఫున వ్యవహరించే హక్కు, జోర్డాన్‌కు గాని, తమ సంస్థకు గాని స్పష్టంగా తేల్చివేయాలని ఆయన కోరారు.

వచ్చే ఏడాది రష్యా అమెరికాలు సంయుక్తంగా జరపనున్న అంతరిక్ష యాత్రలో పాల్గొనబోయే రష్యన్, అమెరికన్ వ్యోమగాములు మాస్కోలోని యూరీ గగారిన్ అంతరిక్ష శిక్షణా కేంద్రంలో శిక్షణపొందుతున్న దృశ్యం. వీరి పేర్లు : అలెక్సీ లియొనోవ్ (సాయూజ్), థామస్ స్టాఫర్డ్ (అపోలో).

ప్రధాని ఇందిరతో కిసింజర్ చర్చలు

(1వ పేజీ తరువాయి)

కొంటున్నాను" అని కూడా కిసింజర్ పేర్కొన్నారు.

హెన్రీ కిసింజర్‌తో తాను జరిపిన చర్చలు "ప్రయోజనకరమైనవని" ప్రధాని ఇందిర వ్యాఖ్యానించారు. జరిపిన చర్చల పట్ల సంతోషంగా వున్నదా అని ప్రశ్నించగా "అలాగే అనుకొంటున్నాను" అని ఆమె అన్నారు.

కిసింజర్‌తో చర్చలు నిర్దిష్టమైన అంశంపై జరగలేదు.

చర్చలు "ఇష్టాగోష్ఠి"గా జరిగినవని శ్రీమతి ఇందిర అన్నారు.

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయాన్ని రద్దు చేయవలసిందని కిసింజర్‌ను అడిగారా అని ఒక విలేకరి ప్రశ్నించగా ఆమె ఖండించారు.

"నెనెలాంటి హామీలు కోరడంలేదు" అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

తన మంత్రివర్గ సహచరులు కిసింజర్‌తో వివరాలు చర్చించుతున్నారని. తాను ఆయనతో స్థూలంగా చర్చించుతున్నట్టు ప్రధాని పేర్కొన్నారు.

ప్రధాని ఇందిరతో సంభాషించడానికి ముందు కిసింజర్ రెండుగంటలపాటు భారత విదేశాంగ మంత్రి శ్రీ చవాన్‌తో రెండు గంటలపాటు చర్చించారు.

ప్రధాన మంత్రి సెక్రటేరియట్ ప్రక్కనేగల కాన్ఫరెన్స్ రూమ్‌లో జరిగిన చర్చలు "చాలా ప్రయోజకరం" అని కిసింజర్ వ్యాఖ్యానించారు.

శ్రీ చవాన్‌తో పాటు విదేశాంగశాఖ ఉప మంత్రి శ్రీ రివిన్ పాల్‌దాస్, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్, ప్రధాన మంత్రి కార్యదర్శి శ్రీ పి. ఎన్. ధార్ అమెరికాలో ఇండియా రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్, అమెరికా వ్యవహారాల సంయుక్త కార్యదర్శి శ్రీ జె. ఎన్. తేజా పాల్గొన్నారు.

శ్రీ కిసింజర్‌తోపాటు ఢిల్లీలో అమెరికా రాయబారి మొయినిహాన్ విదేశాంగశాఖ ఉప మంత్రి అల్‌ఫ్రెడ్ ఆర్థర్‌టన్, విధాన నిర్ణాయక విభాగం డైరెక్టర్ విన్‌స్టన్‌లార్డ్, కిసింజర్ స్పెషల్ అసిస్టెంట్ రాబర్ట్ అండర్సన్‌కూడా హాజరైనారు.

చర్చల అనంతరం కిసింజర్ గౌరవార్థం ప్రధాని ఇందిర అశోకాహోటలులో విందుచేశారు.

ఇండియా—అమెరికాలమధ్య పరస్పర సాంకేతిక, ఆర్థిక సహకారానికి ప్రోదిచేసే సంయుక్త సంఘం ఏర్పాటుచేయడానికి సంబంధించిన ఒప్పందంపై నేటి సాయంత్రం శ్రీ చవాన్‌తో కలసి కిసింజర్ సంతకం చేస్తారు.

కిసింజర్ హామీ

శాంతియుత ప్రయోజనాలకోసమే అమెరికా అణుశక్తిని ఉపయోగించగలదని కిసింజర్ లాంఛనపూర్వకంగా జరిపిన తొలిదఫా చర్చలలో హామీఇచ్చినట్టు ఆయనతో పర్యటించుతున్న యు.పి.ఐ.విలేకరి చెప్పారు.

పోఖ్రాన్‌లో అత్యంత ప్రయోజనకరమైన అయిదాల పోటీకి దారితీయగల విధంగా, ఇండియా పెట్రోలు, ఆహార ధాన్యాలకోసం అణు విద్యానంలో వైపుణ్యాన్ని, నిపుణులను వస్తు వినిమయ పద్ధతిపై అందజేయబోతున్న హామీ ఇండియా నుంచి కిసింజర్ కోరుతున్నట్టు ఆ విలేకరి చెప్పారు.

రాజ్‌ఘాట్‌లో గాంధీజీ సమాధిపై పుష్పగుచ్చాలు పుంచడంతో కిసింజర్ నేడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాని ఇందిర కూడా పుష్పగుచ్చాలు సమర్పించారు.

శ్రీ జ్యోతిర్మయి బసు వైఖరి

ప్రపంచ ఆర్థిక సహాయక సంస్థలకు ఇతోధికంగా రాయితీలు పొందడానికి, హిందూ మహాసముద్ర ప్రాంతంలో అమెరికా విస్తృతమైన పాత్ర వహించడానికి కిసింజర్ ఇండియాలో పర్యటించుతున్నట్టు మార్క్సిస్టుపార్టీ నాయకురాలు శ్రీ జ్యోతిర్మయిబసు నేడు వ్యాఖ్యానించారు.

శ్రీకాకుళంలో చిత్రకళా ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబరు 28—శ్రీ కూర్మపు నరసింహం అర్టు గ్యాలరీ అధ్వర్యాన ఇక్కడ గుంటూరుకు చెందిన బాపిరాజు కళాపీఠంవారి చిత్రకళాప్రదర్శనను ఇటీవల ఏర్పాటు చేశారు. అర్టు గ్యాలరీ పంచమ వార్షికోత్సవం సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

ఈ చిత్రకళా ప్రదర్శనను ఎస్.ఎస్.డి.ఎ. ప్రాజెక్టు అధికారి శ్రీ కె. ఎస్. శర్మ ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడెమీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. పైడిరాజు సభకు అధ్యక్షత వహించారు. ప్రతి జిల్లాలోను ఆర్టు గ్యాలరీలను ప్రారంభించాలని అయన చెప్పారు.

పద్మశ్రీ నరసింహం సన్నిహిత మిత్రుడు డాక్టర్ బి. ఎల్. కె. రాజు చూపుతూ శ్రీ నరసింహం ప్రతిభను గురించి, మానవతా దృక్పథాన్ని గురించి చెప్పారు.

డి. పి. ఆర్. ఓ. శ్రీ పంపన సూర్యనారాయణ, స్థానిక ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధిపతి శ్రీ ఎ. కోటేశ్వరరావు, శ్రీ రామాచారి సభలో ప్రసంగించారు

తరువాత శ్రీమతి కె. అన్నపూర్ణ శర్మ బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ యు. బి. ఎం. శ్రీనివాసరావు (గుంటూరు), ఎ. పైడిరాజు (ఏలూరు సమీపం), సింగోజీరావు (సర్లాకమిడి), టి. వి. రామశాస్త్రి, బి. జె. సన్యాసిరావు, ఎ. కోటేశ్వరరావు (శ్రీకాకుళం) లకు శ్రీ కె. బుచ్చిబాబు బహుమతులు చేశారు. పై కళాకారులను శ్రీ శర్మ శాలువలు ఇచ్చి సత్కరించారు. శ్రీ నాగేశ్వర ఫోటోస్టూడియోకు చెందిన శ్రీ కె. వరదాచారి శ్రీ శర్మకు మెమెంటో బహూకరించారు.

శ్రీ కె. బుచ్చిబాబు వందన సమర్పణ చేశారు.

తరువాత చిలకలూరిపేట ప్రజలు చిత్రకళా ప్రదర్శనను తిలకించారు.

దసరా ఉత్సవాలలో కనకదుర్గ ఆలయం రాబడి పెరుగుదల

విజయవాడ, అక్టోబర్ 27 — రెండు రోజులుగా భారీవర్షాలు కురుస్తున్నప్పటికీ, పదిరోజులపాటు జరిగే దసరా ఉత్సవాల సందర్భంగా ఇక్కడి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం రాబడి గిరుతీకన్నా ఈ ఏడు 16 వేలు అధికంగా, అంటే మొత్తం 1,01,947 రూపాయలు వచ్చింది. ఈ పదిరోజుల వ్యవధిలో అయిదు లక్షలకుమించి భక్తులు దేవాలయాన్ని సందర్శించినట్టు అంచనావేశారు. ఈ పది రోజులలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భంగా వేద పండితులను సన్మానించడంకూడా జరిగింది.

పోలీసు సూపరింటెండెంటు శ్రీ హెచ్. జె దొర పర్యవేక్షణలో పట్టణ డి. ఎస్. పి. రామచంద్రుడు ఈ ఉత్సవాల కాలంలో శాంతి, భద్రతల రక్షణకు చేసిన కృషికి, దేవస్థానం కార్యనిర్వాహక అధికారి నిర్వి రామ కృషికి దేవస్థానం కృతజ్ఞతలు తెలియచేస్తున్నది.

ఈ ఉత్సవాలను జయప్రదంచేయడానికి చైర్మన్ శ్రీ కిలారు గోపాలరావు నాయకత్వంలో ట్రస్టుబోర్డు సభ్యులు ఎంతో అసక్తి ప్రదర్శించారు

ఇద్దరు రాష్ట్ర మంత్రులు—శ్రీ సిహెచ్. వెంకటరావు, శ్రీ పురుషోత్తమరెడ్డి ఉత్సవాల కాలంలో దేవాలయాన్ని సందర్శించారు.

మూడు నాటకాలను ప్రదర్శించారు. వీటికితోడు ప్రతిరోజు ప్రదర్శించిన డాక్యుమెంటరీ చిత్రాలు వేలాది భక్తులను అలరించారు.

ఈ సంవత్సరం ఒక విశేషం ఏమిటంటే, అక్టోబర్ 19 వ తేదీని శ్రీలంక ప్రత్యేకించారు. కేవలం శ్రీలంక అన్నిరకాల సాంస్కృతిక కార్యక్రమాలను అరోజు ప్రదర్శించారు.

విద్యుద్శక్తి సప్లయికోసం 75 వేల రూపాయల ఇన్సులేటర్ తో ఒక జనరేటర్‌ను నెలకొల్పడం కూడా జరిగింది.

ఉత్సవాల రోజులలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గొల్లపూడి వెంకట్రామశాస్త్రి కూడా ఆలయాన్ని దర్శించారు.

ఉత్సవాలు జయప్రదంగా జరగడానికి సహకరించిన మునిసిపల్, ఎలెక్ట్రిసిటీ అధికారులకు, ట్రస్టుబోర్డు సభ్యులు శ్రీయుతులు సుంకర కనకారావు, బయ్యన వీరరాఘవరావు, వరదా వెంకటరావు, కోట రామయ్య, బాడిగ రామకృష్ణ, అనుమోలు శేషగిరిరావు, శ్రీమతి కోకా రత్నమాల ప్రభృతులకు చైర్మన్ శ్రీ కిలారు గోపాలరావు తమ కృతజ్ఞతలు తెలియచేశారు.

బందరు అసిస్టెంట్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్, విజయవాడ డిప్యూటీ కమిషనర్ కూడా ఉత్సవాల విజయానికి శక్తి వంచన లేకుండా కృషిచేశారు.

శ్రీ బారువా ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

మీ, మీ[illegible] విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి అబ్దుల్ గఫార్‌తో తమకు నట్టి విభేదాలులేవని అయన ప్రకటించారు. కాంగ్రెసు అభ్యర్థులు ఇక్కడి స్థానిక బందులతో జరిపే చర్చలలో పాల్గొనేందుకు శ్రీ మిశ్రా వచ్చారు.

శ్రీ కర్పూరి ఠాకూర్ విమర్శ

మహాత్మాగాంధీ నాయకత్వంలో దేశ స్వాతంత్ర్యానికి సాధనంగా ఏర్పడి చేసిన కాంగ్రెసు పార్టీ దేశప్రయోజనాలకు పరిగణించబడుతున్న కమ్యూనిస్టు పార్టీతో పొత్తు పెట్టుకోవడాన్ని బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరి ఠాకూర్ ఒక ప్రకటనలో విమర్శించారు.

హుసేన్, అరాఫత్‌లమధ్య రాజీకృషి వైఫల్యం

అరబ్ శిఖరాగ్ర సభలో తీవ్ర వాగ్వాదం

రబాత్, అక్టోబరు 28— జోర్డాన్ రాజు హుసేన్, పాలస్తీనా విమోచన సంస్థ నాయకుడు యాసర్ అరాఫత్ మధ్య చాలకాలంగావున్న విభేదాలను పరిష్కరించడానికి 21 దేశాల అరబ్ నాయకుల సభ చేస్తున్న కృషి నిన్న విఫలమైంది.

జోర్డాన్ రాజు హుసేన్, అరాఫత్‌ల మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగినట్టు, పరస్పరం కేకలు వేసుకున్నట్టు శిఖరాగ్ర సభ వర్గాల వారు చెప్పారు.

ఇరువురు నాయకులను శాంతపరచడానికి తటస్థ అధ్యక్షుడు అన్వర్ సాదత్, సౌదీ అరేబియన్ రాజు ఫైజల్ మొరాకో రాజు హసన్ పెక్కుసార్లు ప్రయత్నించవలసివచ్చినట్టు ఆ వర్గాల వారు తెలిపారు.

జోర్డాన్ నదికి పశ్చిమాన గల ఏ భాగాన్ని ఇజ్రేల్ కాలేచేసినా,దానిని పాలస్తీనా విమోచన సంస్థకు అప్పగించాలని సమావేశం సిఫారసు చేయాలని అరాఫత్ కోరినపుడు గొడవ బయలుదేరినదని వారు తెలియజేశారు.

ఇజ్రేల్ విదేశాంగ మంత్రి హెచ్చరిక

జెరూసలెం, అక్టోబర్ 28— మొరాకోలో సమావేశ మవుతున్న అరబ్ శిఖరాగ్ర సభ, పాలస్తీనా ప్రజలకు ఏకైక ప్రతినిధిగా పాలస్తీనా విముక్తి సంస్థను అంగీకరించినట్టయితే, జినీవాలో జరిగే జెట్టిమానియా శాంతి సమావేశం ఆవ్యం కావచ్చునని ఇజ్రేలీ విదేశాంగ మంత్రి ఇగాల్ అల్లాన్ చెప్పారు.

రబాత్‌లోజరుగుతున్న అరబ్ శిఖరాగ్ర సభ గురించి తమ మంత్రివర్గ సహచరులకు ఆయన వివరిస్తూ ఈ విషయం తెలిపినట్టు ఇజ్రేలీ రేడియో పేర్కొన్నది.

గ్రామాలలో పొదుపు ఉద్యమం ప్రచారం

శ్రీకాకుళం జిల్లా రెవిన్యూ అధికారులకు రీజినల్ ఆఫీసర్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబరు 28 — పొదుపు ప్రాధాన్యతను గ్రామ ప్రాంతాలలో కూడా తెలియజేయవలసిందని జాతీయ పొదుపు ఉద్యమశాఖ అసిస్టెంట్ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ ఎం. ప్రకాశం మొన్న రెవిన్యూ అధికారులను కోరారు.

ఇక్కడ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రెవిన్యూ ఆఫీసర్ల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

"ఈ ఉద్యమం జయప్రదం కావడంలో అధికారులకు పూర్తి సహకారం ఇస్తామని తపాలా శాఖ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వి.ఎస్. స్వామి వాగ్దానం చేశారు.

సభకు శ్రీకాకుళంజిల్లా కలెక్టరుశ్రీ టి. మునివెంకటప్ప అధ్యక్షత వహించారు. పొదుపు ఉద్యమం విజయసాధనలో శ్రీకాకుళం జిల్లా రికార్డు స్థాపించిందని ఆయన అన్నారు. జిల్లాలో 60 లక్షల రూపాయలు పొదుపు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇంతవరకు మొత్తం 1 60,600 రూపాయలు వసూలు చేసినట్టు ఆయన చెప్పారు.

నిర్వహించవలసిన ఎత్తకాలను గురించి డి. ఆర్. ఓ. శ్రీరామచంద్రప్రసాద్ వివరించారు. శ్రీకాకుళం ఆర్. డి. ఓ. శ్రీ టి. రామారావు, పెక్కులి ఆర్. డి. ఓ శ్రీ కె. కృష్ణమూర్తి. అమదాలవలస తహశీల్దార్ మిల్లు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జె. రామబాబు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

బి. డి. ఓ. శ్రీ డి. రామయ్య అధ్యక్షత పొదుపు ఉద్యమ ఏజెన్సీల సమావేశం జరిగింది.

శ్రీమతి ఎల్. లలితాంగి వందన సమర్పణ చేశారు.

నవంబర్ 16 సెలవు దినంగా ప్రకటన

జంటనగరాలలో ప్రభుత్వ కార్యాలయాలకు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 28—జంటనగరాలలో ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటికి నవంబర్ 16 వ తేదీన సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది.

లాల్‌బహదూర్ స్టేడియంలో ఫస్ట్ ఇండియా, దక్షిణ మండలం ఇట్లు మధ్య జరగనున్న క్రికెట్ మ్యాచ్‌ని చూడడానికి వీలుగా నవంబర్ 9 వ తేదీ రెండవ శనివారం సెలవుకు బదులుగా నవంబర్ 16 వ తేదీన ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

త్వరలో వర్కింగ్ జర్నలిస్టుల కొత్త వేజ్‌బోర్డు నియామకం

హుబ్లీ, అక్టోబరు 27—వర్కింగ్ జర్నలిస్టులకు మూడవ వేజ్‌బోర్డును ఈ సంవత్సరాంతంలోగా నియమించగలమని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నే డిక్కడ చెప్పారు.

కొన్ని ఇబ్బందులు వున్న కారణంగా జర్నలిస్టులకు, నాన్-జర్నలిస్టులకు ఒకే వేజ్‌బోర్డును నియమించడం సాధ్యంకాక పోవచ్చునని మంత్రి అన్నారు.

ఉపన్యాసులకు శ్రీ జగజీవన్‌రామ్ హెచ్చరిక

అమరావతి, అక్టోబర్ 27— [illegible] అహేతుక ధోరణులను ప్రజలు అంతరించడం అంతర్గతంగా ప్రజాతంత్రాన్ని మనుగడ కొనసాగించడానికి ప్రమాదం కలుగుతుందని హెచ్చరించినట్టు ఉపన్యాసులను. డ్రగ్‌మార్కెట్ కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ హెచ్చరించారు.

ఇక్కడకు 50 కిలోమీటర్ల దూరంలో వున్న దర్శపూర్ గ్రామ సభలో ప్రసంగిస్తూ, ఇటీవల సంభవించిన వర్షాలు ఎంతగా దేశంలో ఇరవై రోజుల ఎండ స్థితి మొదలుపడినదని అయన అన్నారు

ప్రస్తుత అహార క్లిష్ట పరిస్థితిని అధిగమించడానికి రాబోయే పంటను ఎప్పుడూ పండించాలని, ఇందుకు ప్రతి అంగుళం నేలను సాగుచేయాలని అయన రైతులకు ఉద్బోధించారు.

అంతకుముందు శ్రీ జగజీవన్‌రామ్ దర్శపూర్ మున్సిపల్ కౌన్సిల్ పౌర సన్మానం జరిపింది. విద్య దత్తి సేవా సంఘం కూడా అయనను సన్మానించింది.

ఢిల్లీలో జగజీవన్ విద్యాభవన్‌కు దర్శపూర్ తహసీల్ విద్యార్థులు 10,500 రూపాయలు విరాళంగా ఇచ్చారు.

కేంద్ర మంత్రి పెంట మహారాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ప్రతిభా పాటిల్ కూడా వచ్చారు.

హెచ్చు విలువకల పోస్టల్ ఆర్డర్లు

తపాలా శాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27—హెచ్చు విలువకల పోస్టల్ ఆర్డర్లను ప్రవేశపెట్టడానికి తంతి- తపాలా శాఖ నిర్ణయించింది.

ఇవి 20, 30, 40, 50, 100 రూపాయల విలువ కలవిగా వుండగలవని నేడు విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

విద్యుదుత్పత్తి పెంపుదలకు అదనపు నిధులు

అయిదవ ప్రణాళికలో కేటాయింపుకు ప్రణాళికా సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 27— విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెంపుదల కార్యక్రమాలకు అయిదవ ప్రణాళికలో పెట్టుబడి పెంచాలన్న ఎనర్జీ మంత్రిత్వ శాఖ ప్రతిపాదనతో ప్రణాళికా సంఘం ఏకీభవించినట్టు తెలుస్తున్నది.

ప్రణాళికా కాలంలో విద్యుత్ ఉత్పత్తి కార్యక్రమాలకు పెరుగుతున్న వ్యయం ఎదుర్కొడానికి సుమారు 10 వేల కోట్ల రూపాయలు ఎనర్జీ మంత్రిత్వ శాఖకు కావలసివుండగా, ఎనిమిది వేల కోట్ల రూపాయలు విరుదలకు ప్రణాళికా సంఘం అంగీకరించినట్టు తెలుస్తున్నది.

అదనంగా 1,655 కోట్ల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అదనంగా సాధించడానికి విద్యుత్ ఉత్పత్తి కార్యక్రమానికి అయిదవ ప్రణాళిక ముసాయిదాలో ప్రణాళికా సంఘం 6190 కోట్ల రూపాయలు కేటాయించింది.

వివిధ రాష్ట్రాల ఆర్థిక అవసరాలు పెరిగిన దృష్ట్యా, సాధించదలచిన లక్ష్యాన్ని మార్చకుండా ముసాయిదా ప్రణాళిక పెట్టుబడిని సుమారు 40 శాతం పెంచడానికి ప్రణాళికా సంఘం అంగీకరించింది.

ఢిల్లీలో హరికథా కాలక్షేపాలు

వీరగంధం భాగవతార్‌కు సన్మానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28— ఢిల్లీ ఆంధ్ర సంఘం ఆధ్వర్యాన శ్రీ వీరగంధం వేంకట సుబ్బారావు భాగవతారు ఇటీవల వరుసగా రోజులపాటు వేలాది ఢిల్లీ ఆంధ్రులకు వీనుల విందుగా అనేక హరికథలు చెప్పి ఆనందింపచేశారు.

ఢిల్లీ ఆంధ్ర సంఘం ప్రత్యేక ఆహ్వానంపై అయన ఢిల్లీ వచ్చి, తమ కథా నైపుణ్యంతో పెద్దల నుండి పిన్నలవరకూ "హరికథ" ప్రత్యేక కళను మరువరానిదిగానూ, ప్రజలపై దీని ప్రభావం వుంటుందని రుజువు చేశారు. ఈ కథలను వచ్చిన హిందీ భాషావాదులు కూడా హరికథలలోని కథలకు ఆకర్షితులై భాష తెలియకపోయినా తిలకించి, ఆనందించి మెచ్చుకున్నారు.

అతను రోజున పార్లమెంటరీ వ్యవహారాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ప్రోగ్రాంలో అయన 'మహారది కర్ణ' కథ అద్భుతంగా చెప్పారు. ఈ కార్యక్రమానికి అనేకమంది పార్లమెంటు సభ్యులు, మంత్రులు, ఉన్నతాధికారులుకూడా హాజరైనారు.

ఆ సభలో కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రత్యేకంగా శ్రీ సుబ్బారావుకు రు. 116 లు కానుకగా ఇచ్చారు. ఢిల్లీ ఆంధ్ర సంఘం తరపున ఉపాధ్యక్షులు శ్రీ టి. కోదండరామయ్య అయనను ఘనంగా సన్మానించారు. "సన్మాన కనుమాంజలి"ని శ్రీ వీరగంధం భాగవతారుకు ఢిల్లీ ఆంధ్రుల తరపున సమర్పించారు ఒక వార్షికం కాలమను కూడా ఆంధ్ర సంఘం తరపున మంత్రి శ్రీ రఘురామయ్య బహూకరించారు.

శ్రీకాకుళంలో యు

అఖిలభారత ద్రావిడ మహాసభ స్థాపన

కోనసీమ ద్రావిడుల సమావేశం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, అక్టోబరు 28— పేరూరు కార్యస్థానంగా అఖిలభారత ద్రావిడ బ్రాహ్మణ మహాసభగా అఖిలభారత కోనసీమ ద్రావిడ మహాసభ పేరును మార్చడానికి ఇక్కడికి సమీపాన వున్న పేరూరు గ్రామంలో ఇటీవల రెండు రోజులు జరిగిన కోనసీమ ద్రావిడ మహాసభ సమావేశాలలో నిశ్చయించారు.

పుదూరు, ప్రొద్దుటూరు, తుమ్మలపుంట, అరామదివిలి ప్రాంతాలలోని ద్రావిడ బ్రాహ్మణుల మధ్య సమైక్యతను సాధించేందుకు, కృషి చేయడానికి మహాసభలో నిర్ణయం తీసుకున్నారు.

అర్హులైన ద్రావిడ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడానికి ఆర్థికంగాను సాంఘికంగాను వెనుకబడిన ద్రావిడ బ్రాహ్మణ కుటుంబాలవారిని అభివృద్ధికై కృషి చేయడానికి నిశ్చయిస్తూ వారు తీర్మానాలు చేశారు. అఖిలభారత ద్రావిడ మహాసభకు 30 మంది సభ్యులతో ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పాటైనది.

పేరూరులో రెండురోజులు జరిగిన అఖిలభారత కోనసీమ ద్రావిడ మహాసభకు న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామిగారు అధివర్తనాలు ప్రారంభిస్తూ సమాజంలో సమన్వయస్థితికుపుంటే విలువ ఇప్పుడు తగ్గుముఖంపడుతున్నదని అన్నారు వివిధ ప్రాంతాలలో విడివిడిగావుంటున్న ద్రావిడ శాఖకు చెందిన వారినందరిని సంఘటితం చేయడానికి ఈ మహాసభ సభ్యులు నిశ్చయించడం హర్షదాయకం అని ఆయన అన్నారు. అర్థికంగా వెనుకబడివున్న పేద ద్రావిడ బ్రాహ్మణ కుటుంబాలకు అర్థికంగా సహాయం చేయడానికి వారి అభివృద్ధికి ఈ తీర్మానం తోడ్పడగలదన్న అభిప్రాయాన్ని శ్రీ కుప్పుస్వామి వ్యక్తంచేశారు.

ద్రావిడ శాఖకు చెందినవారు సంకుచిత మనస్తత్వానికి లోనుకాకుండా వుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మహాసభ ప్రారంభ సమావేశానికి శ్రీ తాళ్ళా సుబ్బారావు అధ్యక్షత వహించారు. స్వాగత ఆహ్వాన సంఘ అధ్యక్షుడు శ్రీ గంటి రామగోపాల్ అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు. రెండవ రోజు సమావేశానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

కష్టమ్స్ అధికారులు ఒక నేవలరైడ్లు లాంకిలోని లాకరినుంచి అక్టోబర్ 26 వ తేదీన 30 వేల రూపాయల విలువగల 134 చీరలు గడియారాలను స్వాధీనం చేసికొన్నట్టు వార్తా వార్త.



ఏషియన్ హాకీ జట్టు ప్రధాని శ్రీమతి గాంధిని మొన్న న్యూఢిల్లీలో కలుసుకున్నప్పటి చిత్రం

నగర మున్సిపల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు

మంత్రి శ్రీ టి. అంజయ్యచే పుకార్లు ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28— నగరంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో భారత తెలుగు దేశం పార్టీ అభ్యర్థులను నిలబెట్టడానికి తాను కృషి చేస్తున్నట్టు ప్రచారం పట్ల రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య మొన్న విచారం వ్యక్తం చేశారు.

ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయంపై నిర్ణయం చేయవలసింది పి. సి. సి. కార్యవర్గమని శ్రీ అంజయ్య చెప్పారు.

మెదక్ జిల్లాలో కొత్త పరిశ్రమ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 28— రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతం అయిన మెదక్ జిల్లాలో పార్టికిల్ బోర్డ్‌మిల్లును స్థాపించడానికి స్థానిక పారిశ్రామికవేత్త శ్రీ జి. వి. కృష్ణారెడ్డి, ఆయన సహచరులతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నది.

కలప ప్రాతిపదికగా వుండే ఈ పరిశ్రమ మొత్తం అయిదు కోట్లు ఖర్చు కాగలదు. సుమారు 2,500 మందికి ఉపాధి లభిస్తుంది.

రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల ఆసుపత్రుల ఏర్పాటు

ప్రభుత్వానికి కౌన్సిల్ చైర్మన్ శ్రీ సివర్తి వెంకట సుబ్బయ్య సూచన

హైదరాబాద్, అక్టోబర్ 28— అఖిలభారత తెలుగు బాలల మహోత్సవాల సందర్భంగా మూడవ రోజు జరిగిన ప్రతినిధుల సమావేశంలో బాలల సంఘాలను ప్రోత్సహించుటకు స్థానిక సంస్థలు, మునిసిపాలిటీలు తమ మొత్తం ఆదాయంలో అయిదు శాతం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

బాలలకై ప్రత్యేకంగా పత్రికలు, మ్యాగజైన్‌లు ప్రభుత్వం ప్రచురించాలని, వాటిని పాఠశాలలకు, బాలల సంఘాలకు సరఫరాచేయాలని కూడా తీర్మానించారు.

సమావేశానికి విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షత వహించారు.

తీర్మానాలను శ్రీ న్యాపతి రాఘవరావు ప్రతిపాదించారు.

సాయంత్రం ప్రారంభమైన సాంస్కృతి కోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనమండలి అధ్యక్షుడు శ్రీ సివర్తి వెంకటసుబ్బయ్య ప్రసంగిస్తూ, బాలల ఆరోగ్యాన్ని చక్కగా కాపాడేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలకై ప్రత్యేక ఆసుపత్రులను నెలకొల్పాలని ప్రభుత్వానికి సూచించారు.

హైదరాబాదులోని లోఫర్ ఆసుపత్రిని మినహాయిస్తే మిగతా ప్రాంతాలలో పిల్లలకై ఆసుపత్రులు లేని లోటు వున్నదని ఆయన అన్నారు.

సాంఘిక సంక్షేమం శాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి అధ్యక్షతవహించారు.

అంతర్భారతి బాలానంద సమ్మేళనం

వచ్చే నెల 21వ తేదీ నుంచి 26 వ తేదీ వరకు అంతర్భారతి బాలానంద సమ్మేళనం హైదరాబాద్‌లో జరుగుతుందని విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నిన్న సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

ఈ సమ్మేళనంలో ఇతర రాష్ట్రాలనుంచి ఆయా భాషల పిల్లలు హాజరు అవుతారని ఆయన తెలిపారు.

ఈ పిల్లలు హైదరాబాద్‌లో వున్న ప్రముఖుల గృహాలలో అతిథులుగా వుంటారని, అప్పుడు తెలుగువారి సంస్కృతి, ఆచార, వ్యవహారాలు, అలవాట్లు తెలుసుకునే అవకాశం వారికి కల్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ప్రతి రోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఆరు గంటల వరకు జవహర్ బాల భవన్‌లో ఆయా రాష్ట్రాల బాల బాలికలు తమ సంస్కృతిని వ్యక్తంచేసే వినోద ప్రదర్శనలను వారు ఇస్తారని తెలియచేశారు.

ఈ ఉత్సవ నిర్వహణకు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘం ఏర్పడిందని కూడా ఆయన చెప్పారు.

కార్మిక చట్టాలపై డిప్లమో కోర్సు

హైదరాబాద్‌లో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28— కార్మిక చట్టాలు, సంక్షేమంపై యాజమాన్యానికి శిక్షణ ఇవ్వడానికి ఆరు నెలల డిప్లమో కోర్సును గత మంగళవారం నాడు కార్మిక చట్టాల యాజమాన్య సంస్థ ప్రారంభించింది. రాష్ట్రంలో ఇటువంటి కోర్సు ప్రారంభించడం ఇదే మొదటి పర్యాయం.

డిప్లమో కోర్సును కూడా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్ ప్రారంభోత్సవం చేశారు.

తరగతులు ప్రతిరోజూ సాయంత్రం అరు నుంచి 8-30 గంటల వరకు అలియా జూనియర్ కళాశాల వద్ద జరుగుతాయి. యువ ప్రోత్సాహక పారిశ్రామిక వేత్తలను శిక్షణ పొందటానికి ఎన్నిక చేస్తారు.

ఎంట్రెన్స్ పరీక్షలు : విద్యార్థుల సమస్యలు

ముఖ్యమంత్రికి ప్రతినిధి వర్గం వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28— మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఇబ్బందులను ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రికి వివరించింది.

పరీక్షలకు హాజరు కావడానికి దరఖాస్తులుపంపే గడువును పొడిగించే అవకాశం కలదని ఆ ప్రతినిధివర్గానికి ముఖ్యమంత్రి హామీయిచ్చారు.

ఎంట్రెన్స్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్స్, కడచిన పరీక్షకు చెందిన ప్రొవిజనల్ సర్టిఫికెట్ జతపర్చవలసి వున్నదని. ఎంట్రెన్స్‌పరీక్ష ఎప్పుడు జరిగేది తెలియదుకనుక కొందరు బి. ఎస్సి. కోర్సులలో చేరతారని. అందువల్ల సర్టిఫికెట్స్ దాఖలుపరచడం సాధ్యం కాదని ఆ ప్రతినిధివర్గం వివరించింది.

సర్టిఫికెట్స్‌జత పర్చాలన్న షరతును రద్దుచేసి మార్క్స్ మెమోరాండం ఆధారంగా పరీక్షకు హాజరయ్యే అవకాశం కల్పించవలసిందని ముఖ్యమంత్రికి అవినతి పత్రం సమర్పించిన లెజిస్లేటర్లు కోరారు.

ఎంట్రెన్స్ పరీక్షలో ఉత్తీర్ణులై, సీట్లు లభించిన తరువాత అన్ని సర్టిఫికెట్స్ ఒరిజినల్స్ తీసుకోవచ్చునని ఆ ప్రతినిధి వర్గం సూచించింది.

కొత్తగా నిర్ణయించిన వయో పరిమితి కూడా సమంజసంకాదని ముఖ్యమంత్రికి ప్రతినిధివర్గం వివరించింది.

17 సంవత్సరాల వయస్సు నిండిన విద్యార్థులు ఎంట్రెన్స్ పరీక్షకు హాజరు కాగలనని ప్రభుత్వం నిర్ణయించింది. 16 సంవత్సరాల వయస్సు నిండిన విద్యార్థుల భవితవ్యంపట్ల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

ఇలాంటి ఆంక్షను ఏయూనివర్సిటీ కూడా విధించలేదు.

"స్థానికులు" అన్న పదానికి స్పష్టమైన విస్తృతమైన నిర్వచనం ఇవ్వవలసిన దని ఆ ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని కోరింది.

సహకార చక్కెర ఫ్యాక్టరీల ఖర్చులపై పరిశీలన సంఘం

ప్రభుత్వానికి చెరకు ఉత్పత్తిదార్ల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 28— సహకార చక్కెర ఫ్యాక్టరీల ఉత్పత్తి ఖర్చులు ఎందుకు విపరీతంగా పెరిగి పోయాయి అన్న అంశం గురించి పరిశీలించేందుకు ఒక కమిటీని నియమించాలని రాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

ఇక్కడ జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టారిఫ్ కమిషన్ దేశంలోని 222 షుగర్ ఫ్యాక్టరీల నిర్వహణ వ్యవహారాలను పరిశీలించిన మీదటనే చక్కెర ఉత్పత్తికి అయ్యే ఖర్చును క్వింటాల్ చక్కెరకు 45 రూపాయల వంతున నిర్ణయించింది అని అన్నారు.

ప్రైవేటు చక్కెర ఫ్యాక్టరీల ఉత్పత్తి ఖర్చులు, సహకార చక్కెర షుగర్ ఫ్యాక్టరీల ఉత్పత్తి ఖర్చులు ఇంచుమించు కొద్ది హెచ్చు తగ్గులతో టన్నుకు 60 రూపాయలు- 100 రూపాయల మేరకు వుంటున్నాయని ఆయన పేర్కొన్నారు.

ఉత్పత్తి ఖర్చులు తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలను సూచించేందుకు ఇండస్ట్రియల్ ఇంజనీర్లు, కెమికల్ ఇంజనీర్లతో కూడిన ఉన్నత స్థాయిలో ఒక కమిటీని నియమించాలన్న అభిప్రాయాన్ని శ్రీ నారాయణరెడ్డి వ్యక్తంచేశారు.

హాల్కట్టు చక్కెర అమ్మకాలను పర్యవేక్షించేందుకు షుగర్ ఫ్యాక్టరీల పాల, వర్గాలు, చెరకు ఉత్పత్తిదార్ల ప్రతినిధులు ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన ఒక ఉన్నతస్థాయి సంఘాన్ని కూడా ఏర్పాటు చేయాలని శ్రీ నారాయణరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

మేనేజిమెంట్లు చక్కెరను ఒకవర్గం ద్వారా నేరుగా అమ్మకం జరుగుతున్నదని అయితే ఖాతాలలో ఆ చక్కెర నిల్వలు మూడు మూడుతున్నట్టు కనపడుతున్నదని, చక్కెర అమ్మకాలపై కొద్దిపాటి లాభాలు వ్రతి బోట తీసుకోవడం జరుగుతున్నదని శ్రీ రెడ్డి ఫిర్యాదుచేశారు.

రాష్ట్ర అధికార భాషా కమిషన్ కర్ణాటకలో పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28— అధికార భాషగా కన్నడభాషను అమలుజరపడంలో ఆ రాష్ట్రం సాధించిన పురోగతిని పరిశీలించడానికి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా కమిషన్ ఛైర్మన్ శ్రీ బావిలాల గోపాల కృష్ణయ్య, కమిషన్ సభ్యులు శ్రీ వి. వి. రాఘవాచారి, కమిషన్ కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు గత 18 నుంచి 20 వ తేదీవరకు కర్ణాటక రాష్ట్రం సందర్శించారు.

ఆ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేట్ ప్రెస్సుల రెండింటిలో కన్నడలో లినోటైప్ యంత్రాలు విషయం పరిశీలనలో తోడ్పడడానికి ప్రభుత్వ ప్రింటింగ్ శాఖ డైరెక్టర్ శ్రీ వి. నారాయణరావు, మరి ఇద్దరు ఆయన సాంకేతిక అసిస్టెంట్లు కూడా ఆ కమిషన్ వెంట వెళ్ళారు.

కర్ణాటక ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శితోను, భాషా వ్యవహారాల శాఖ డైరెక్టర్‌తోను, అధికార భాషకు సంబంధించిన ఆ రాష్ట్ర ప్రభుత్వ ఇతర అధికారులతోను కమిషన్ చర్చలు జరిపింది. అదేవిధంగా బెంగుళూరు, మైసూరులలోని ప్రభుత్వ ప్రింటింగ్ శాఖ డైరెక్టర్‌తోను, ఇతర అధికారులతోను కమిషన్ చర్చలు జరిపింది. వారికి కన్నడ భాషలో లినోటైప్ మిషన్లు వున్నాయి.

తెలుగు లినోటైప్‌మిషన్ల కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంతకుముందే ఉత్తర్వు ఇచ్చింది. అనేక విధాల తెలుగు, కన్నడ లిపులు ఒకే విధంగా వున్నందున, లినోటైప్ మిషన్లను రాష్ట్రంలో ప్రవేశపెట్టేముందు కన్నడ లినోటైప్ మిషన్లు ఎలా పనిచేస్తున్నాయో పరిశీలించాలని కమిషన్ భావించింది.

తెలుగులోకి తర్జుమా చేయడానికి అధికార భాషా కమిషన్ అజమాయిషీకింద "తర్జుమా విభాగా"న్ని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన విషయాన్ని ఇక్కడ గుర్తుచేయవలసివుంది. వివిధ సంకేతాలను, స్టాండింగ్ ఆర్డర్లను, ప్రభుత్వఉత్తర్వులను ప్రభుత్వ ప్రకటనలవంటి వాటిని తర్జుమా చేయడానికి ఈ విభాగాన్ని ఏర్పాటుచేశారు. న్యాయ శాఖలో ప్రస్తుతం వున్న తర్జుమా సంఘానికి అదనంగా ఈ విభాగాన్ని ఏర్పాటుచేశారు. ఈ సంఘం కేంద్ర, రాష్ట్ర చట్టాలను తెలుగులోకి అనువదిస్తుంది.

ఫరీదాబాద్‌లో స్కౌట్లు, గైడ్ల మేళా

నవంబరు 7న ప్రారంభం

హైదరాబాద్, అక్టోబరు 28— వచ్చే 7వ తేదీనుంచి 11వ తేదీవరకు నాలుగు రోజుల పాటు హర్యానాలోని ఫరీదాబాద్‌లో స్కౌట్స్, గైడ్స్ సప్తమ మేళా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన స్కౌట్లు, గైడ్లు తదితర కమిషనర్లు 25 వేల మందికిపైగా పాల్గొంటారు.

ఈ మేళాలో పాల్గొనే రాష్ట్రానికి చెందిన 1200 మంది నవంబరు మూడవతేదీన ఇక్కడినుంచి స్పెషల్ ట్రెయిన్‌లో ఫరీదాబాదుకు బయలుదేరుతారు. వారు 16 వ తేదీన నగరానికి తిరిగివస్తారు.

రాష్ట్ర స్కౌట్సు కమిషనర్ శ్రీ ఎ. జి. వీరాస్వామి స్కౌట్ ఉద్యమానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ సంవత్సరం వెండి ఎనుగును వచ్చేనెల 12 న ఢిల్లీలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే స్కౌట్సు, గైడ్సు ప్రత్యేక సమ్మేళనంలో రాష్ట్రపతి తన అవార్డులను బహూకరిస్తారు

శ్రీయుతులు సి.హెచ్. కె. సిద్దాంతి, ఆర్. డి. ఈశ్వర్‌సింగ్, సి. ఎల్. నారాయణ, ఎం. సాంబయ్య, వి. జి. కె. రాజగోపాల అయ్యంగార్ రెండు దశాబ్దాలుగా స్కౌట్ ఉద్యమ వ్యాప్తికి చేస్తున్న కృషికి గుర్తింపుగా వారికి రాష్ట్రపతి సిల్వర్ స్టార్‌లను బహూకరిస్తారు.

సర్టిఫికెట్ల అధికారులు

ఒక నేవలరైడ్లు లాంకిలోని లాకరినుంచి 134 చీరలు స్వాధీనం

అంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాడిపరిశ్రమాభివృద్ధి ప్రైవేటుసంస్థ

మైదుకూరు డైరీ – మైదుకూరు

టెండరు ప్రకటన

టెండరు 441/B/74-2 date 12-10-74

మైదుకూరు పాడిపరిశ్రమాభివృద్ధి కేంద్రము మేనేజు మైదుకూరు-కడప మార్గంలో పాలతో నిండిన క్యాసులను కడప పట్టణములో వివిధ కేంద్రములలో అమ్మకమునకు అందించి, మరియు కాళీ క్యాసులను పాలసేకరణ కేంద్రములకు అందించి, భర్తీ క్యాసులను, మైదుకూరు డైరీకి చేరవేయుటకు ది. 6-11-74 వ తేదీ సాయంత్రము 9 00 గంటలవరకు సీలువేసిన టెండర్లు లారీ సొంతదారులవద్ద నుండి కోరబడుచున్నది. టెండర్లు 6-11-74 వ తేదీ సాయంత్రము 4-00 గంటలకు టెండరుదారుల సమక్షమందుగాని, వారి అమోదమై పంపబడిన వారి సమక్షమునగాని తెరువబడును. లారీ తిరుగు ప్రతియొక్క కిలోమీటరుకు కావలసిన వెలను టెండరు ఫారములో సూచించవలయును. టెండరులో సూచించిన మార్గముయొక్క దూరము. కొన్ని పాలసేకరణకేంద్రములు తెరచుట హెచ్చుటగాని, కొన్ని పాలసేకరణ కేంద్రములు మూసివేయబడుట వలన తగ్గుటగాని జరుగవచ్చును.

టెండరు కాలపరిమితి టెండరుదారుని నియామకపు తేదీ నుండి ఒక్క సంవత్సరం మాత్రమే. టెండరుఫారము మరియు షరతులు, మైదుకూరి డైరీ, మైదుకూరు మేనేజరుగారి కార్యాలయము నుండి. రూ. 5-15 (అక్షరాల అయిదు రూపాయల పదిహేను పైసలు) చెల్లించి 6-11-74 వ తేదీ 1-00 గంటవరకు పొందవచ్చును. టెండరుదారులు రూ 1000 (అక్షరాల వెయ్యి రూపాయలు) సెక్యూరిటీ డిపాజిట్టుక్రింద బ్యాంకు డ్రాఫ్టును మేనేజరుగారి పేర టెండరు ఫారమునకు జతపరచి పంపవలయును. ఆస్తి, సర్టిఫికెటు, ఆదాయపు పన్ను బాకీలేదు. అను సర్టిఫికెటు కూడా జతపరచి పంపవలయును. ఆమోదింపబడిన టెండరుదార్లకు సెక్యూరిటీ డిపాజిట్టు తాలూకు రు. 1000 (అక్షరాల వెయ్యి రూపాయలు తిరిగి ఇవ్వబడును. ఆమోదమైన టెండరుదారుడు ఈ సంస్థ యిచ్చు రవాణా ఖర్చుల మొత్తములో 5% గాని లేక 2000 రూ॥లు (అక్షరాల రెండు వేల రూపాయలు) ఏది ఎక్కువగా యున్న ఆ మొత్తమును సెక్యూరిటీ డిపాజిట్టుక్రింద కట్టవలయును. టెండరు ఫారములు, మరియు షరతులు మైదుకూరి డైరీ–మైదుకూరు మేనేజరు గారి కార్యాలయము పనిచేయు వేళలలో వచ్చి తెలిసికొనవచ్చును.

టెండరు ఆమోదింపబడిన వారి లారీపై ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ వారి కాంట్రాక్టు అని వ్రాయించవచ్చును.

ఒకటి లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు లేక ప్రోసివుచ్చుటలో మేనేజరుగారికి సర్వాధికారములు గలవు.

పని తేలుపు పట్టిక

పని	లారీ తిరగవలసిన దూరము (సుమారు)	టెండరుఫారమునకు జతపరచవలసిన డిపాజిట్టు	టెండరు ఆమోదమైన తరువాత కట్టవలసిన డిపాజిట్టు
మైదుకూరు పాడి పరిశ్రమ కేంద్రమునుండి కడప పట్టణమునకు క్షీరయ పాలను చేరటమే. తిరుగు ప్రయాణములో పాలసేకరణకేంద్రములకు ఖాళీ క్యాసులను అందించి, అక్కడ నుండి పాలతో నిండిన క్యాసులను మైదుకూరు డైరీకి చేరవేయుట	170 కి.మీ. (ఒక దినము నకు)	రూ 1000/- (అక్షరాల వెయ్యి రూపాయలు) బ్యాంకు డ్రాఫ్టు ద్వారా	రూ 2000/- (అక్షరాల రెండు వేల రూపాయలు) లేక ఈ సంస్థ ఇచ్చురవాణా ఖర్చుల మొత్తములో 5% అధికమైన ఎక్కువైనమొత్తము

మేనేజింగ్ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్.

జనవాక్యం

ప్రకాశంజిల్లాలో ప్రత్తికి పాగనారుకు ఎరువుల కొరత

ప్రత్తిపైరువేసి ఇప్పటికి రెండు నెలలకు పైగా అవ్వనున్నది. సాహస్యరైతులు, ఏ విధంగాను ఎరువులువేయనందున, అధిక వర్షాలకు పైరులు ఎర్రబారాయి. ప్రభుత్వంవారి గిడ్డంగులలో ఎరువులు వున్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికి నాలుగవ వంతు ఎరువులను మాత్రం రైతులకు సరఫరా చేసారు.

పూర్తిగా వెనుకబడిన ప్రకాశంజిల్లాకు మందకొడిగా, సకాలంలో ఎరువులు సరఫరా కాకపోవడానికి కారణం తెలియడంలేదు.

పొగాకు నారుమళ్ళకు ఇప్పటికిసగ సల్ఫేటును ఇంత వరకు ఇవ్వలేదు.

రాష్ట్ర ప్రభుత్వం వారు, జిల్లా అధికారులు సరిపోయేంతగా ఎరువులను సరఫరాచేసి, వెనుకబడి వున్న జిల్లా ప్రజలకు సహాయపడవలసినదిగా కోరుతున్నాను.

గుంటూరు గోవిందరావు,
మార్టూరు, ప్రకాశం జిల్లా

అఖిలభారత క్రైస్తవ సభ

అఖిలభారత క్రైస్తవ కార్యనిర్వాహక సభవారు ఇటీవల బొంబాయిలో సమావేశమై 43వ వార్షిక అఖిలభారత క్రైస్తవ ఆలోచన మహాజన సభను వచ్చే డిసెంబరు 16, 17, 18వ తేదీలలో ఢిల్లీలో జరపడానికి నిశ్చయించారు.

క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయాలకు క్రైస్తవుల అసమ్మతిని ప్రభుత్వం దృష్టికి తేవడానికి వచ్చే జనవరి 19వ తేదీన అఖిలభారత క్రైస్తవుల 'అసమ్మతిదినం' పాటించడానికి తగు చర్యలను గైకొనడానికి ఆ మూడు రోజుల మహాసభను భారత దేశంలోని ఆయా రాష్ట్రాల నుంచి ఇండియన్ క్రిస్టియన్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరు కాగలరు.

ప్రతినిధులకు ఆ మూడు రోజులు ఉచితంగా భోజనం, విడిది వసతులను ఏర్పాటు చేశారు.

ఆంధ్ర రీజియన్‌లోని అన్ని శాఖల క్రైస్తవులు ఎవరేని తమ సొంత ప్రయాణ ఖర్చులతో ఆ సభకు ప్రతినిధులుగా హాజరుకాగలవారు వివరాం కొరకు వ్రాయవచ్చు.

పుల్లా ప్రకాశరావు,
అధ్యక్షుడు, ఆంధ్ర రీజియన్, ఇండియన్ క్రిస్టియన్ అసోసియేషన్, గుంటూరు-2.

యర్నగూడెం–పొంగుటూరు రోడ్డు

యర్నగూడెం–పొంగుటూరురోడ్డు ఏలూరు-కొవ్వూరు రోడ్డులో యర్నగూడెంనుంచి సంగాయగూడెం, గాంధీనగరం, చిన్నాయగూడెం, కుంటలగూడెం, యాదవోలు, వెదుళ్ళకుంట, కన్నాయగూడెం గ్రామాలను కలుపుతూ సుమారు తొమ్మిది మైళ్ళ పొడవున పొంగుటూరువద్ద నల్లజర్ల–కొయ్యలగూడెం రోడ్డులో కలుస్తున్నది. ఈ రోడ్డు ప్రక్క గ్రామాలలోని రైతులు నారింజ, నిమ్మ, బత్తాయి, అవరాలు, వర్జీనియా పొగాకు తదితర వ్యాపార పంటలను ఎక్కువగా పండిస్తున్నారు. ఆ పంటలను ఒకవైపున కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం మార్కెట్లకు మరొకవైపున తాడేపల్లిగూడెం, నిడదవోలు మార్కెట్లకు చేర్చవలసివున్నది.

ఈ రోడ్డునకు 1966–67లో గ్రావెల్ పోశారు. 1969లో తుపాను తాకిడికి రోడ్డు బాలవరకు పాడై పోయినది. అప్పటినుంచి యాదవోలు, చిన్నాయగూడెం పౌరులు జిల్లా అధికారులకు అనేకసార్లు రోడ్డు స్థితి గురించి విజ్ఞప్తులు చేసుకున్నారు. అయినప్పటికి అధికారులు ఇంతవరకు ఈరోడ్డు అవశ్యకతను గుర్తించలేదు. 1969నుంచి లారీలు సరిగారాక రైతులు అనేక ఇక్కట్లు పడుతున్నారు ఈ ప్రాంతంలో సుమారు 2,500 ఎకరాలలో పండిస్తున్న వర్జీనియా పొగాకును కూడా బయటి మార్కెట్లకు చేర్చడానికి అనేక వ్యయ. ప్రయాసలకు లోనుకావలసి వచ్చుచున్నది.

రోడ్డుసరిగా లేకపోవడంచేత ఈ గ్రామాలలోని ప్రజలకు సరియైన బస్సు సౌకర్యాలు కూడా అమలుజరగడం లేదు. వున్న ఒక్క ప్రయివేటు బస్సు సక్రమంగా నడవడానికి రోడ్డు ఎంతమాత్రం అనువుగా లేదు.

ఇప్పటికే అధ్వాన్న స్థితిలోవున్న ఈ రోడ్డు ఇటీవల రెండు రోజులలో కురిసిన భారీ వర్షాలవల్ల పూర్తిగా నాశనమైపోయినది. రోడ్డుకు గండ్లు పడడంవలన బస్సు కాని, లారీలుగాని, బండ్లుగాగీ, సైకిళ్ళుకాని ఎటు పోవడానికి వీలులేక ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. ప్రభుత్వంవారు వెంటనే దీనిని బాగుచేయించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

సూరె సుబ్బారావు,
చిన్నాయగూడెం, పశ్చిమ గోదావరి.

గుంటూరులో ప్రభుత్వం సంగీత కళాశాల దుస్థితి

నాలుగు సంవత్సరాలక్రితం ప్రభుత్వం వారు గుంటూరులో సంగీత కళాశాలను స్థాపించారు. దీనిని ప్రారంభించడమే అసలు సరయిన పద్ధతిలో ప్రారంభించలేదు. ప్రస్తుతం ఇది మూసివేయవలసిన దుస్థితిలో వున్నది.

కళాశాల ప్రథమంలో వీణ, వోకల్, మృదంగం విద్యార్థులకు ప్రారంభించారు. సరయిన భవనం దొరకక, విద్యార్థులు కూడా దొరకక ఉమెన్స్ కాలేజీలోకి దీనిని మార్చారు. ఇందులో ఒక యు.డి.సి; ఎల్.డి.సి. ఆఫీస్ ఇన్‌చార్జి కూడ జీతంతో నియమితులైవున్న కళాశాల మాత్రం పనిచేయలేని స్థితిలోవున్నది.

మృదంగం, వోకల్ టెక్చరర్లు పార్ట్‌టైమ్ విద్వాంసులుగా విజయవాడ సంగీత కళాశాలలో అక్కడికివెళ్ళి పని చేస్తున్నారు. ఈ విధంగా నానాటికి ఆదిరాభిమానాలు లేక మూయవలసిన పరిస్థితిలో ఉన్న ఈ కళాశాలను ప్రస్తుతం ఉమెన్స్ కాలేజినుంచి కూడా మార్చి, ఒక పాఠశాలకు చేర్చి డి ఇ.ఓ అధ్వర్యాన ఉంచారు.

కాకినాడలో సంగీత కళాశాల

కాకినాడలో సంగీత కళాశాలను స్థాపించవలెనని కళాభిమానులు, కళాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇది సమంజసమైన కోర్కె.

ప్రస్తుతం విజయవాడ–విజయనగరంమధ్య ప్రభుత్వం సంగీత కళాశాలలు లేక ఈ ప్రాంతంలో వున్న విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు.

కాకినాడలో వెంటనే సంగీత కళాశాలను ఏర్పరచవలసినదిగా కోరుతున్నాను.

ఏ. రాజగోపాల్, కాకినాడ

ప్రజారోగ్య శాఖాధికారుల అవినీతి నిర్మూలనలో శ్రీ థామస్ కృషికి ప్రశంస

ఇటీవల గుంటూరు మునిసిపల్ హెల్త్ అధికారుడు సస్పెండ్ చేసినట్టు వెలువడిన వార్త అధికారులలో కలవరాన్ని ప్రజలలో హర్షాన్ని కలుగచేసినది.

హెల్త్‌ఆఫీసరు సస్పెన్షన్‌లో కీలకపాత్ర వహించిన రాష్ట్ర ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టరు శ్రీ ఎం. వి. థామస్ కృషి అత్యంత ప్రశంసనీయం. ఆయనకు యావత్ప్రజానీకం తరపున హార్దిదయపూర్వకమైన ధన్యవాదాలు.

ఆరోగ్య శాఖలో అధికారుల అవినీతి, అక్రమ సంపాదన దుమ్మారంగా కొనసాగుతున్నది. చట్టం ఉల్లంగా తెలియని అధికారులు ప్రజలను ప్రత్యేకించి వర్తకులను అనేక విధాలుగా బాధిస్తున్నారు.

గుంటూరు మునిసిపాలిటీ ఆరోగ్య శాఖలో అవినీతి పడులై, అక్రమ ధనార్జనచేసిన శాని

శ్రీకాకుళంజిల్లాలో రెండవ చక్కెర ఫ్యాక్టరీ

ఆమదాలవలస చెరకు రైతులసభ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబరు 28— ఆమదాలవలస చక్కెర మిల్లు ప్రాంత చెరకు ఉత్పత్తిదార్ల సర్వసభ్య సమావేశానికి మొన్న పార్లమెంటు సభ్యులు శ్రీ బి. రాజగోపాలరావు అధ్యక్షత వహిస్తూ, విదేశాలకు చక్కెర ఎగుమతిచేయాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నందున ఎగుమతి ప్రాతిపదిక పథకంకింద ఈ జిల్లాలో రెండవ చక్కెర మిల్లు ఏర్పాటు చేయవలసిన అవసరం గురించి పొక్కిచెప్పారు.

మహారాష్ట్రలో చేసినదానికి చెరకు ఉత్పత్తిదారులకు సస్యరక్షణ చందులు, స్ప్రేయర్లు చక్కెర మిల్లు యాజమాన్యం సబ్సిడీరేట్లకు సప్లయిచేయాలని ఆయన అన్నారు.

20 టన్నుల చెరకు సప్లయిచేసే ప్రతి చెరకు ఉత్పత్తిదారునికి ఒకబస్తా చెరకు సప్లయిచేయాలని ఫ్యాక్టరీ సర్వసభ్య సమావేశంచేసిన నిర్ణయాన్ని అమలుజరపనందుకు విచారం వ్యక్తంచేస్తూ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు. రెండు బస్తాలు బదులు అయిదు బస్తాల ఎరువు చెరకు రైతులకు సప్లయి చేయాలని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కోరాం చెరకు ధర టన్నుకు 150 రూపాయలుగా నిర్ణయించాలని వారు కోరారు

కాసన పట్టుడు శ్రీ పైడి శ్రీరామమూర్తి మాట్లాడుతూ, రెండవ చక్కెర మిల్లు చెరకు ఉత్పత్తి కేంద్రమైన పాలకొండ వద్ద ఏర్పాటు చేయవచ్చునని చెప్పారు

ఆమదాలవలస వాణిజ్యమండలి

శ్రీ బొడ్డేపల్లి చిట్టిరాజు అధ్యక్షుడుగా, శ్రీ పి. వీరకేరాజు, శ్రీ వి. అప్పలరాజు, ఉపాధ్యక్షులుగా, శ్రీ కె. ఢాసికిరామయ్య కార్యదర్శిగా, శ్రీ ఎ. అరిఫినేజ్ కోశాధికారిగా ఆమదాలవలస వాణిజ్యమండలి ఏర్పాటు అయ్యింది.

నరసంపేటలో ఆహార పరిస్థితి

వరంగల్ జిల్లా రెవిన్యూ అధికారి పరిశీలన

నరసంపేట, అక్టోబర్ 28— వరంగల్ జిల్లా రెవిన్యూ అధికారి ఇటీవల నరసంపేట సమితిని సందర్శించి, అక్కడ ఆహార పరిస్థితిని పరిశీలించారు. వీలైనన్ని చౌకడిపోలు అదనంగా ఏర్పాటు చేయాలని వాటిని హరిజనులకు యివ్వాలని ఆయన తహశీల్దారు శ్రీ వై వెంకటేశ్వరరావును ఆదేశించారు.

తాలూకాలో ప్రస్తుతం నరసంపేట, నర్సంపేటలో వున్న రెండు దుకాణాలకు తోడు, నెక్కొండ, గూడూరులలో మరి రెండు దుకాణాలు హరిజనులకు కేటాయించనున్నట్టు శ్రీ వెంకటేశ్వరరావు తెలియచేశారు.

అంతకుముందు డి. ఆర్. ఓ దూలీ సహకార వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. సహకార దైరీ ఫారం ఏర్పాటు విషయంలో ఆయన కృషించారు.

పాకాల చెరువుకు నీరు

ఇటీవల కురిసిన వర్షాలవల్ల పాకాల చెరువుకు నీరు వచ్చింది. చెరువుకుపూర్తిగా నీరు రాకపోయినప్పటికి ప్రస్తుతపుంటలకు సమృద్ధిగా విడుదల చేయడానికి తగినంత నీరు వచ్చినందున రైతులు సంతృప్తిపడుతున్నారు.

లెవీ ఇవ్వని రైతులపై క్రిమినల్ కేసులు

శ్రీ శ్రీనివాసులురెడ్డి విమర్శ

నెల్లూరు, అక్టోబరు 28—రైతులు లెవీని నేలానికి లెవీ ఇవ్వలేదని ఆరోపణపై ప్రభుత్వం క్రిమినల్ కేసులు మోపుతున్నదని సోషలిస్టు డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు.

లెవీ నోటీసు ఇవ్వడం జరిగింది కాని ధాన్యం కొనుగోలుకు డీలర్లు ఎవరూ రాలేదని, వలితంగా రైతులు అవసరాల దృష్ట్యా తక్కువ ధరకు ధాన్యం అమ్ముకున్నారని, దాగుపడింది మధ్య దళారీలు మాత్రమేనని ఆయన తమ ప్రకటనలో వివరించారు.

ఇతర రాష్ట్రాలకు బియ్యం సప్లయిచేయగలపరిస్థితిలో మనం వున్నందున, ప్రస్తుతం రైతులవద్ద ధాన్యం నిల్వలు లేనందున, వారిపై కేసులు ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఎరువుల విషయం అయిన తమ ప్రకటనలో ప్రస్తావిస్తూ, కేంద్రం యిచ్చినకోటాను రాష్ట్రం తీసుకోలేకపోయిందని. పైగావున్న ఎరువులను జిల్లాలకు సకాలంలో చేరవేయలేక పోయిందని ఆయన విమర్శించారు.

ధాన్యానికి సహేతుకమైన ధర నిర్ణయించబడేట్టు చూడడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. ఎరువుల ధరలు, విద్యుచ్ఛక్తి ధర, కూలిధర, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయిన దృష్ట్యా ధాన్యం ధర సహేతుకంగా నిర్ణయించడం అవసరమని ఆయన తమ ప్రకటనలో కోరారు.

అప్పులలో దాగివుంటున్న రైతులు తమ పొలాలను అమ్ముకోడానికి వీలులేకుండా భూ సంస్కరణల చట్టం అడ్డుగానున్నదని. అందువల్ల తక్షణం భూ సంస్కరణలు అమలు జరిపి, భూమి స్వాధీనం చట్టాన్ని వీలైనంత త్వరగా తొలగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.



గుంటూరు—నాగార్జునసాగర్ రోడ్డులో పేరేచర్లవద్ద చెరల్ డిస్టిలరీ ఎక్సటెన్షన్ మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి ప్రారంభించినప్పటి దృశ్యం

వైరా రిజర్వాయర్‌కు సాగర్ నీరు త్వరలో సప్లయి

—మంత్రి శ్రీ జె. చొక్కారావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, అక్టోబరు 28—నాగార్జునసాగర్ జలాలను వైరా రిజర్వాయర్‌కు సాధ్యమైనంత త్వరలో సప్లై చేయడానికి ప్రభుత్వం ఆసక్తత చెందుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయం, రవాణాశాఖల మంత్రి శ్రీ జె. చొక్కారావు నిన్న మదిర సమితిలోని రెబ్బపురం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

అందుకు సాగర్ కాలువల త్రవ్వకం త్వరగా పూర్తిచేయడానికై హెచ్చు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని వత్తిడిచేస్తున్నట్లు ఆయన చెప్పారు.

వైరా రిజర్వాయర్‌లో అందుబాటులో వుండే నీటితో హెచ్చు పంట వండే మేలు రకపు జొన్న, పేరుశనగ పెట్టపైట్లు వేయవలసిందని మంత్రి శ్రీ చొక్కారావు ఆయకట్టుదార్లకు సలహాఇచ్చారు విత్తనాలు,ఎరువులు సమృద్ధిగా సరఫరా చేయడం జరుగుతుందని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. రాబోయే పంటల కార్యక్రమం జయప్రదం చేయవలసిందని. అందుకు ప్రభుత్వంలో సహకరించవలసిందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు రైతులను కోరారు.

సభకు ఖమ్మం జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఆర్. భువనసుందరరెడ్డి అధ్యక్షత వహించారు.

సభలో కలెక్టర్ శ్రీ కె. వి. ఆర్. కె. ప్రసాద్, ఖమ్మం జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వై. రంగారెడ్డి, మాజీ శాసన సభ్యుడు శ్రీ డి. వెంకయ్య మాట్లాడారు. అంతకుముందు గ్రామ సర్పంచ్—శ్రీ కె. రామచంద్రరావు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. తరువాత వందన సమర్పణ చేశారు.

తొలుత మంత్రి శ్రీ జె చొక్కారావు ఆహార, వ్యవసాయ శాఖల కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ ఎం. ఎస్. వీరరాఘవన్ తదితర జిల్లా అధికారులు అధికారులతో కలసి కొండకొదిమ గ్రామంలోని 630 ఎకరాలలో వేయబడిన వరిపైరును భానాపురం గ్రామంలోని 700ఎకరాలలో వేసిన హైబ్రిడ్ జొన్న పైరును, ఖమ్మం పట్టణంలోని మూడు ఎకరాలలో మొదటిసారిగావేసిన వరలక్ష్మి వ్రత్తి పైరును చూచారు.

శ్రీ పి. వీరారెడ్డి ఖమ్మం పట్టణంలోని మూడు ఎకరాలలో ప్రయోగాత్మకంగా వరలక్ష్మి వ్రత్తి పైరును వేయడానికి సాహసించినందుకు ఆయనను మంత్రి శ్రీ చొక్కారావు అభినందించారు.

మత్స్యకారులకు ఋణ సౌకర్యాలు

మంత్రికి మెమొరాండం సమర్పణ

హైదరాబాద్, అక్టోబరు 28—రాష్ట్రంలో వున్న దాదాపు 500 ప్రాథమిక మత్స్య సహకార సంఘాలకు ఋణసౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు కాసన సభ్యుడు శ్రీ పి. లక్ష్మణరావు నాయకత్వంలో ఒక ప్రతినిధివర్గం మత్స్యశాఖమంత్రి శ్రీ డి. మునుస్వామికి ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు.

ప్రతి జిల్లాకు పది లక్షల రూపాయల మేరకు మత్స్యకారులకై ఋణ సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఎల్. మల్లయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ కె లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణ ప్రతినిధివర్గంలో వున్నారు.

ఖమ్మం వద్ద ఆర్.టి.సి. బస్సు ప్రమాదం

ఒకని మృతి: 20 మందికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, అక్టోబరు 28—హనుమకొండ వెడుతున్న ఆర్. టి. సి. బస్సు ఒన్న ఉదయం ఇక్కడకు సమీపంలో ప్రమాదానికి లోనుకాగా, ఒకరు చనిపోయారు. 20 మందిని గాయాలతో ఆస్పత్రిలో చేర్చారు.

మృతుని కుటుంబానికి కలెక్టరు వెంటనే 500 రూపాయల సహాయం మంజూరు చేశారు. పోలీసులు ప్రమాద కారణాలను దర్యాప్తుచేస్తున్నారు.

కర్నూలు పి. జి. సెంటర్‌కు 200 హెక్టార్ల భూమి

రాయలసీమ అభివృద్ధి బోర్డు చైర్మన్ వెల్లడి

కర్నూలు, అక్టోబర్ 28—కర్నూలులో ఏర్పాటయ్యే పి. జి. సెంటర్ కోసం పట్టణం పరిసరాలలో 200 హెక్టార్ల భూమిని సేకరించడం జరుగుతుందని రాయలసీమ ప్రణాళికలు అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ కె. బి. నరసప్ప మొన్న ఇక్కడ చెప్పారు.

కర్నూలుతోసహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పి. జి. సెంటర్లు ప్రారంభించాలని రాష్ట్ర ప్రణాళికలు, అభివృద్ధి బోర్డు ఇటీవల చేసిన సిఫారసును రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

రాష్ట్ర మంత్రుల పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబర్ 28 — అటవీ శాఖ మంత్రి శ్రీ మహ్మద్ ఇబ్రహీం ఆలీ అన్సారీ అక్టోబరు 31వ తేదీన రైలులో ఇక్కడ నుంచి బొంబాయి బయలుదేరి వెళ్తారు. నవంబరు అయిదవ తేదీన తిరిగి ఇక్కడికు వస్తారు.

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు అక్టోబరు 31వ తేదీన విమానంలో విశాఖపట్నంబయలుదేరివెళ్తారు. నవంబరు నాల్గవ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

హార్టికల్చరింగ్ శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ వచ్చే 30 వ తేదీన మహబూబ్‌నగర్ బయలుదేరి వెళ్తారు. మరునాడు రాజధానికి తిరిగి వస్తారు.

పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ డి. మునుస్వామి నవంబరు మూడవతేదీన పాలకొల్లు, విజయవాడ. నవంబరు నాలుగున బందరు, అయిదవ తేదీన దావుల్లు సందర్శిస్తారు.

అశ్వారావుపేటవద్ద రెండు పరిశ్రమలు

నిపుణుల బృందం పరిశీలన

ఖమ్మం, అక్టోబరు 28 — అశ్వారావుపేటలో సార్వెస్పీ ప్లాంటు, ప్రొద్దుతిరుగుడు పూవుల నూనె పరిశ్రమ స్థాపన సందర్భంగా స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఆర్. పార్థసారథితో కలిసి ఇక్కడ టైలాజికల్ ఈవన్స్ సంస్థ, గ్లాక్సో లేబొరేటరీస్ (బొంబాయి) వ్యవసాయ నిపుణుల బృందం ఇటీవల ఆ ప్రాంతం సందర్శించింది.

రెండు పరిశ్రమల స్థలాలను సందర్శించేముందు వీరు జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్‌తో చర్చలు జరిపారు.

అశ్వారావుపేట సమీపంలో 1200 ఎకరాల స్థలాన్ని ఈ రెండు పరిశ్రమల స్థాపనకు ఎన్నికచేశారు.

ఈ పరిశ్రమలకుగాను అదిలో 45 లక్షలు రూపాయలు వ్యయం చేస్తారు. ఇది నాలుగైదేళ్ళలో కోటి రూపాయలవరకు పెరుగుతుంది.

ప్రొటీన్‌పుడ్స్, సొలినిడిన్ తయారీకి ఈ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. సొలినిడిన్ అనేది ప్రాణ సంరక్షకమైన ఔషధం. సొలేనియం తొలిగా ఐదువందల ఎకరాలలో సాగుచేస్తారు. ఇందు వల్ల సుమారు వెయ్యి గిరిజన, హరిజన కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుంది. 70 నుంచి 75 ఎకరాలు సాగులోకి తేలా దావులను ఇప్పుడు త్రవ్వుతున్నారు.

వరంగల్ పి. జి. సెంటర్ ప్రిన్సిపాల్ నియామకం

వరంగల్, అక్టోబరు 28— ఇక్కడి పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్‌లో ఎం. ఎ. (ప్రివియస్) సీట్లు కొన్ని వున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై, ప్రవేశం పొందదలచుకున్నవారు ప్రిన్సిపాల్‌దు నవంబరు నాలుగవ తేదీ ఉదయం 10-12 గంటల మధ్య కలుసుకోవచ్చు.

అభ్యర్థులు తమతోపాటు ఒరిజినల్ సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, వెంట తెచ్చుకోవాలని, ఎన్నిక అయిన పక్షంలో ఆరోజునే ఫీజు 124.25 రూపాయలు చెల్లించివేయాలని ఒక అధికార ప్రకటనలో తెలియజేశారు.

శ్రీకాకుళంజిలాలో 10 వేల రీటర్ల బెల్లపు దిబ్బ స్వాధీనం

శ్రీకాకుళం, అక్టోబరు 28—శ్రీకాకుళం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ స్క్వాడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. ఇస్మాయిలీ ఇటీవల సాయంత్రం రిజర్వు పోలీసు దళం తోడ్పాటుతో శ్రీకాకుళం నరసన్నపేట,పాతపట్నం పెద్కులి తాండాలలో జరిపిన దాడులలో పదివేల లీటర్ల బెల్లపు దిబ్బను. 50 లీటర్ల కావు సారాయిని స్వాధీనం చేసుకొని 10 మందిని అరెస్టు చేశారు.

ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ నాయకునిచే ప్రిన్సిపాల్‌పై దౌర్జన్యం ఖండన

ఖమ్మం, అక్టోబరు 28—ఖమ్మం జిల్లా ఇల్లెందులోని ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్‌పై విద్యార్థుల దౌర్జన్యాన్ని ఖండిస్తూ తెలంగాణా ఉపాధ్యాయ సంఘం ఖమ్మం జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి ఒక ప్రకటన చేశారు.

పరాలంలో నేరస్తులపై తగినచర్య తీసుకున్నందుకు జిల్లా అధికారులను ఆయన అభినందించారు.

అక్టోబరు వర్షాలవల్ల హైదరాబాదు ద్రాక్ష తోటలకు ముప్పు

హైదరాబాద్, అక్టోబరు 28— అక్టోబరు నెలలో కురిసిన అకాల వర్షాలవల్ల జంటనగరాల చుట్టుప్రక్కల వున్న ద్రాక్షతోటలకు ముప్పు వాటిల్లినట్టు పేర్కొంటూ హైదరాబాదు ద్రాక్ష ఉత్పత్తిదార్ల సంఘ కార్యదర్శి శ్రీ మనోహర్ పటేల్ ఒక ప్రకటన చేశారు.

ఈ అకాల వర్షాలవల్ల ద్రాక్ష తోటలు దెబ్బతినడంవల్ల ద్రాక్ష ఉత్పత్తిదార్లు పెద్ద ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పటికే వారు ఎరువులు క్రిమిసంహారక ఔషధాలు మొదలైన వాటిని వ్యయప్రయాసలతో సమకూర్చుకొనడం జరిగిందని రోటలు దెబ్బతినడంతో వారు అయోమయ స్థితిలో పడ్డారని శ్రీ మనోహర్ పటేల్ పేర్కొన్నారు.

అయిదవ ప్రణాళికకాలంలో వైన్ ప్రాంతంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు సంయుక్తంగా పరస్పరమే గ సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేయవున్నట్టు కోడకోడ్ పార్టీ.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్

నూతన కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, అక్టోబరు 28— ఇటీవల ఇక్కడ రెండు రోజులపాటు జరిగిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: ఎం. ఎల్. సి. శ్రీ చూడుపు వాలకృష్ణమ్మ. ఉపాధ్యక్షులు: శ్రీ విశ్వా సుబ్బారావు. శ్రీ ఎ. వి. కృష్ణారెడ్డి, శ్రీమతి వి. మాణిక్యాంబ. ప్రధాన కార్యదర్శి: ఎం. ఎల్. సి. శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, కార్యదర్శులు: శ్రీయుతులు ఎల్. ఎల్లారెడ్డి, జయంతి రామలక్ష్మీనరసింహారావు, డి. శామ్యూల్.

కార్యవర్గంసభ్యులు: శ్రీయుతులు అరుండి రామలింగస్వామి, జి. సింహాద్రిప్పరు, కె.కృష్ణమూర్తి, ఇ.ఎ.శాస్త్రి, ఎం. ప్రేమానందం, కె. వెంకటేశ్వర్లు, అబ్దుల్ ఖాదర్, బి. వెంకటసుబ్బయ్య, ఎస్. గోపాలరెడ్డి, ఆర్. సీతారామారావు, షేక్ మీరా, కె. సుబ్బనాదారి, ఎస్. వి. ఎస్. శర్మ, శ్రీమతి. ఎస్.వి. రమణమ్మ.

ఆడిట్ కమిటీ: శ్రీయుతులు ఎన్.సుబ్బారావు, ఎ. రామమోహన్‌రావు, ఎం. రాజగోపాలరావు.

అనేక తక్షణ సమస్యల పరిష్కారం కొరకు వెంటనే 'ప్రత్యక్ష చర్య' కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవశ్యకతను వీరు గుర్తించి, సోదర సంఘాల సమైక్యతతో పోరాటాన్ని నిర్వహించవలెని తీర్మానిస్తూ, ఇందుకు అందరూ భాగస్వాములు కావలెనని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.

ధరల స్థిరీకరణను, నిత్య జీవితావసర వస్తువుల సాధన కొరకు పేద, కార్మిక, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులతో కలిసి పోరాడవలెనని వీరు ఉపాధ్యాయులను కోరారు.

జీవనోపాధిని కల్పించే విద్యావిధానాన్ని రూపొందించవలెనని, విద్యాలయాలన్నింటిని ఒకే మేనేజిమెంటు కిందకు తీసుకవలెనని ప్రభుత్వాన్ని వీరు కోరారు.

కాకినాడ రేవులో రెండు టగ్‌బోట్లకు ప్రారంభోత్సవం

కాకినాడ, అక్టోబర్ 28— రాష్ట్ర మత్స్య పరిశ్రమాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ మొన్న ఇక్కడ 40 అడుగుల పొడవుగల రెండు ట్రాలర్స్‌కు ప్రారంభోత్సవం చేశారు.

మత్స్య పరిశ్రమకుచెందిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

శ్రీ కరీముద్దీన్ మృతి

హైదరాబాద్, అక్టోబరు 28— శ్రీ కరీముద్దీన్ గత బుధవారం నాడు గుండెపోటు వచ్చి చనిపోయారు. ఆయన ముఖ్యమంత్రికి మోటార్ సైకిల్ అర్డర్లీగా పని చేస్తున్నారు.

కర్నూలునుంచి పాలసరఫరా

కర్నూలు, అక్టోబర్ 27— కర్నూలు డెయిరీ నుంచి హైదరాబాద్‌కు పాలు తీసుకుని వెళ్ళే 1000 లీటర్ల మొట్టమొదటి రోడ్డు ట్యాంకరును ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ టి. వి. రెడ్డి నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

కర్నూలు, మైదుకూరు, గిద్దాలూరులలో లక్షం అయ్యే మిగులు పాలను హైదరాబాద్‌కు పంపడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

3300 లీటర్ల పాలు ఉత్పత్తి చేయగల స్థాయికి కర్నూలు డెయిరీ చేరుకున్నదని ఆయన అన్నారు.

త్వరలో రాయలసీమ ప్రాంతంలో ఒక పాలపొడి ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ప్రతిపాదించడం జరిగిందని శ్రీ రెడ్డి పాల ఉత్పత్తిదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు.

నంద్యాల, ఆదోనిలలో పాడిపశువుల మేత కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

పాలనుంచి వెన్నతీసే యంత్రానికి ఆస్మకూరు సమితి అధ్యక్షుడు శ్రీ నాగలక్ష్మారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

హాడిపశువులు కొనుగోలు చేసేందుకు సెంట్రల్‌బ్యాంకు రైతులకు 60 వేల రూపాయలు ఋణాలు ఇచ్చిందని కర్నూలు డెయిరీ మేనేజర్ శ్రీ రాజగోపాలరాజు చెప్పారు.

కడప పట్టణ సంస్కరణల కమిటీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, అక్టోబరు 28—కడప పట్టణ సంస్కరణ సంఘం ఇటీవల ఏర్పడింది. ఈ సంఘం ఆవరణలో పట్టణంలో చైర్మన్, వైస్-చైర్మన్ ఎన్నిక కొత్తగా జరిగే అవకాశం ఏర్పడింది.

పట్టణంలోని వివిధ కులాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులను నిలబెట్టడానికి కృషిచేస్తుంది చైర్మన్, వైస్ చైర్మన్ పదవులలో ఏడాదికి ఒక కులం ప్రతినిధి ఎన్నిక కావడానికి ఈ కమిటీ పాటు పడుతుంది

హైదరాబాద్‌లో గోష్ఠి

హైదరాబాద్ అక్టోబరు 28— అఖిల భారత విద్యార్థి సంఘం హైదరాబాద్ నగర శాఖ అష్టమ మహాసభ సందర్భంగా నవంబరు 11 వ తేదీన వర్సాన్ హాలులో విద్యా విధానంలో సంక్షోభం—విద్యార్థి ముందున్న అవకాశాలు అన్న అంశంపై గోష్ఠి ఏర్పాటు చేశారు

సర్దార్ పటేల్ 99 వ జయంతి

అక్టోబరు 31న హైదరాబాద్‌లో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28 — సర్దార్ పటేల్ 99వజయంతిని హైదరాబాద్‌లోని రామ్‌కోటీలో తిలక్ హాలులో అక్టోబరు 31 వ తేదీ సాయంత్రం 5గంటలకు జరుగుతుందని సర్దార్ పటేల్ స్మారక సమితి కన్వీనర్ శ్రీ సీతయ్యగుప్త నిన్న ప్రకటించారు.

సభను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభిస్తారు ఎ పి. సి. సి. అధ్యక్షుడు సభకు అధ్యక్షత వహిస్తారు.

ఆస్పత్రి ఏర్పాటుకు ప్రజారోగ్య శాఖ ఉద్యోగుల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 28— ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య, ఆస్పత్రుల ఉద్యోగుల సంఘ (ఐ.ఎన్.టి.యు.సి) సర్వసభ్య సమావేశం మొన్న సాయంత్రం ఇక్కడ యూనియన్ అధ్యక్షుడు శ్రీ మహ్మద్ గౌస్ అధ్యక్షతనజరిగింది. ఉద్యోగుల వారి కుటుంబాల సంక్షేమం కోసం ఒక జనరల్ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

ఆస్పత్రిఏర్పాటుకు, ఏర్పాట్లుచేయడానికి ఒక కమిటీని ఏర్పాటుచేసే అధికారాన్ని కార్యవర్గానికి ఇస్తూ సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

ఉద్యోగులసంక్షేమం సర్వీసుఎరియర్లకు సంబంధించి మొత్తం 25 తీర్మానాలను సమావేశం ఆమోదించింది.

తమకోర్కెలసత్వరపరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడానికి నవంబరు రెండవపక్షంలో ఆందోళన ప్రారంభించాలనికూడా నిర్ణయించారు

ఎహెచ్ డి డిగ్రీ

హైదరాబాద్ అక్టోబరు 2 — తెలుగు జాతిపద సాహిత్యంలో సాంఘిక జీవితంలో అన్న అంశంపై థీసిస్ ప్రతిపాదించినందుకు ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖ రీసెర్చి స్కాలర్ శ్రీ వై రామమూర్తి రెడ్డికి పిహెచ్ డి డిగ్రీ ఇవ్వడానికి ఉస్మానియా విశ్వ విద్యాలయం నిర్ణయించింది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫ్లడ్ వర్క్స్ డిపార్టుమెంట్
గోదావరి బారేజ్ ప్రాజెక్టు

టెండరు పిలుపు
రద్దు పరచుట

పనియొక్క పేరు రాల్లి బారేజియొక్క ఎయర్స్, అబిట్స్‌మెంట్స్ మరియు వింగ్స్ El +12.80 M నుండి పూర్తి ఎత్తు వరకు పెంచుట.

1 నుంచి 4 వరకు కవరణలో సవరణ టెండరు నోటీసు నెం 2/74— నియమములుగా రద్దు కావడినది.

(సం) ఆర్ ఎ రావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి డబ్ల్యు డి.
ధవళేశ్వరం(533212) జి బి -శన్‌సర్కిల్
తేదీ 20-9 74 సర్కిల్ ధవళేశ్వరం.

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

గోళ్ళమూడిపాడు గ్రామ పంచాయతి
పెనుగొండ తాలూకా గోళ్ళమూడిపాడు గ్రామ పంచాయతీ ఏరియాలో ఫుమాదు రు 8740-00 రోడ్డ పనులు చేయుటకు తి 9-11-74 శనివారము సాయంత్రము 3 గంటల వరకు పంచాయతీ సర్పంచ్ గారిచే గాని. వారిచే అధికారము పొందినవారిచేగాని నీటు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. సదరు టెండరు అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. రోడ్డ పనులు చేయుటకు ఎస్టిమేటు రేట్లకు నూటికి రు. 5-00 లు డిపాడిటు చెల్లించి టెండరు దాఖలు చేయవలయును. యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) ఆర్. వి. చౌదరి.
తి. 24-10-74 సర్పంచ్.

SHORT TENDER NOTICE

Please quote your rates per tonne for following works:

1) Transportation of baled bagasse from Palacol Sugar Mills and Jeypore Sugar Mills Chagallu to Wangalgiri Railway Station and loading the same into wagons or Stacking same and then Loading in to wagons as per requirement.
2) Baling of loose bagasse as may be required with manual Labour or on our Baler from the shoot directly fed to the baler. Baling wire will be supplied by us free of cost.
3) Approximate quantity to be handled is 5000 M. T. in the season.

If any details are required please contact our Representative, at Vijayawada. Mr. G. Muniswamy, C/o Library lane, Opp: Andhra Jyoti, Vijayawada.

SEALED tenders should be forwarded to the following address:-

THE ANDYA NATIONAL PAPER MILLS LIMITED, BELAGULA, KURNATAKA by 5th Novr. 1974.



మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది
గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్నభాగం ఉంది

హనీబీ బ్రాందీ చవిచూడండి ఒక్కసారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి

ఏరికోరిన ద్రాక్ష, భారతదేశపు ద్రాక్షరసపు బ్రాందీలలోంచి ఉత్కృష్టంగా బ్లెండు చేయబడినది.

హనీ బీ
బ్రాంది
ఆ ఫ్రెంచి అనుభూతి కోసం!

మార్కెట్ చేయువారు హెర్ బర్ట్ నస్సీ లిమిటెడ్
బాటిల్ చేయువారు పేర్ధావెల్ డిస్టిలరీస్

మొత్తం దేశానికి ఉద్యమం వ్యాప్తి

(బి. యువప్రకాశ్ హెచ్చరిక)

జైపూర్ అక్టోబరు 28— అఖిల భారత విద్యార్థి సమస్యల పరిష్కారానికి శ్రీమతి గాంధి ప్రయత్నించక పోతే ప్రజలు అసంతృప్తికి నిదర్శనమైన బిహార్ లో జరిగిన ఉద్యమం దేశమంతటా వ్యాపించి లేచి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ హెచ్చరించారు.

సర్వోదయ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ బిహార్ ఉద్యమాన్ని అనుకరించక, ఆయారాష్ట్రాలలో పరిస్థితులను అనుసరించి ఉద్యమాలను ప్రారంభించాలని ఆయన సూచించారు.

అంతర్యుద్ధం అవకాశాన్ని ఆయనత్రోసి పుచ్చారు పార్టీ రహిత ప్రజాస్వామ్యంకాని, పార్టీ రహిత ప్రభుత్వం కాని వచ్చే అవకాశం లేదని ఆయన అన్నారు.

కాగితం వాణిజ్యంలో గుత్త ఏజెన్సీ పద్ధతి రద్దు

(కేంద్రం నిర్ణయం)

న్యూఢిల్లీ, అక్టోబర్ 28— కాగితం వాణిజ్యంలో గుత్త ఏజెన్సీ పద్ధతిని రద్దు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర పరిశ్రమలు, సివిల్ శాఖ మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

అయితే, అదే సమయంలో వినియోగదారులను రిజిస్టరు చేయడం ద్వారా అక్రమాయిత్తి నిర్వహించడం జరుగుతుందని అయన ఇక్కడ సోషలిజంపై జరిగిన గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు.

కాగితం ఉత్పత్తి పద్ధతిని సమీక్ష చేయాలని. మొత్తం ఉత్పత్తిలో రైటింగ్ పేపరు 30 శాతం ఉండాలని శ్రీ పాయ్ చెప్పారు.

బందరు జట్టుచే ట్రిపుల్ ఛాంపియన్‌షిప్ కైవసం

కర్నూలులో ఆంధ్ర బ్యాడ్మింటన్ పోటీలు ముగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబరు 28— రాయలసీమ ప్రాంతంలోని ప్రతి విద్యార్థి జాతీయ స్థాయిలో క్రీడాకారుడు కావాలని రాష్ట్ర మత్స్య పరిశ్రమశాఖ మంత్రి శ్రీ రామోదరం మునిస్వామి మొన్న ఇక్కడ అన్నారు.

ఒలింపిక్ క్రీడ అయిన హ్యాండ్‌బాల్ ఆటను అభివృద్ధిచేయాలని అయన సూచించారు.

1974 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ బ్యాడ్‌మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ముగింపు సందర్భంలో బహుమతి ప్రదానం చేస్తూ శ్రీ మునుస్వామి అలా అన్నారు.

అసోసియేషన్ అధ్యక్షుడుగా తాను హ్యాండ్‌బాల్ క్రీడలు శిక్షణ పొందడానికై శిక్షకులను స్పోర్ట్స్ కౌన్సిల్‌కు పంపగలనని శ్రీ మునుస్వామి ప్రకటించారు.

సబ్‌కలెక్టరు డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పవిత్రన్ అధ్యక్షత వహించారు.

అనంతపురం, కడపలలాంటి పట్టణాలకు స్టేడియం కలదా. కర్నూలులో నిర్మాణానికి ప్రజలు ప్రయత్నించాలని అన్నారు.

రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ భుజంగరావు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం ఆంధ్ర సంఘాన్ని గుర్తించడంలేదని. కారణాలు తెలియవని అన్నారు.

ఆంధ్ర అసోసియేషన్‌కు ఆంధ్రప్రదేశ్ బ్యాట్‌మింటన్ అసోసియేషన్ గుర్తింపు పొందడానికి పలుకుబడి ఉపయోగించవలసిందని అయన కోరారు.

స్వాగత సంఘం కార్యదర్శి శ్రీ కె. రెడ్డి మాట్లాడుతూ మొత్తం 13 పోటీలకు 389 ఎంట్రీలు వచ్చినవని అన్నారు.

త్వరలో పటిల్ బ్యాడ్‌మింటన్ అసోసియేషన్ నెల్లూరు, కడప, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలలో ఏర్పడగలదని ప్రకటించారు.

కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ శ్రీ భీమరాజు సూవనీర్‌ను విడుదల చేశారు.

శ్రీ వి.జి. ఎల్లయ్య వందన సమర్పణ గావించారు.

నాల్గవ ఆంధ్ర బ్యాడ్‌మింటన్ పటిల్ పోటీలలో విజేతలు:

పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో ఆంధ్ర యూనివర్సిటీ కెప్టెన్ సుకుమార్ గెల్చారు.

బాలికల సింగిల్స్‌లో కుమారి మాంచాల గెల్చారు.

కర్నూలు క్లబ్‌కు చెందిన కె. ఎస్. ఎన్. రెడ్డి ఛాంపియన్‌షిప్ నిలబెట్టుకొన్నారు.

రేపల్లెకు చెందిన చౌదరిని 11-15, 15-6, 14-6 స్కోరుతో ఓడించారు.

పురుషుల సింగిల్స్‌లో వాల్తేరుకు చెందిన రఘురామ్‌ను బందరుకు చెందిన రవీంద్ర సుకుమార్ 15-8, 15-2 స్కోరుతో ఓడించారు.

పురుషుల డబుల్స్‌లో బందరుకు చెందిన సుకుమార్, సుధాకర్ వాల్తేరుకు చెందిన రఘురామ్, కాళిదాస్‌లను 15-6, 15-4 స్కోరుతో ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్‌లో విశాఖపట్నం, రూత్ 18-14, 15-7 స్కోరుతో విజయవాడకు చెందిన సూర్యభాను. ఇందిరలను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్‌లో సుకుమార్, గుంటూరు మెడికల్ కాలేజికి చెందిన ఆశాను, విజయవాడకు చెందిన రాజన్‌రాయ్, సూర్యభానులను 15-11, 15-14 స్కోరుతో ఓడించి ఛాంపియన్‌షిప్ నిలబెట్టుకొన్నారు.

వెటరన్ డబుల్స్‌లో విజయవాడకు చెందిన డాక్టర్ ముఖర్జీ, డాక్టర్ మోహనరావు 15-7, 10-15, 15-11 స్కోరుతో కర్నూలుకు చెందిన కె. ఎస్. ఎన్. రెడ్డి, నాగిరెడ్డిలను ఓడించారు.

పాకిస్తాన్‌తో శాంతికి ఇండియా ప్రయత్నాలు

(జనసంఘ్ అధ్యక్షుని వ్యాఖ్య)

చండీఘర్, అక్టోబరు 28 — ఇండో-పాక్ సమస్యలపై సోవియెట్ యూనియన్ పర్యవేక్షణలో వచ్చిన మార్పులే పాకిస్తాన్ పట్ల ఇండియా అనునయంగా వ్యవహరించడానికి కారణం కావచ్చునని జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇలాంటివోరణి గతంలోవలెనే ఇప్పుడు కూడా మనకు మేలుచేకూర్చలేదని ఆయన హెచ్చరించారు. నిజాల ఒప్పందం చదువుకోవడం పెద్ద తప్పిదమని అయన వర్ణించారు.

సోవియెట్ యూనియన్‌తో స్నేహానికి తమ పార్టీ వ్యతిరేకంకాదని, అయితే సోవియెట్ ఆర్థికవ్యవస్థకు లోకగా మన ఆర్థిక వ్యవస్థ పుండదన్న అంగీకరించబోమని జనసంఘం అధ్యక్షుడు అన్నారు.

తమిళనాడునుంచి ధాన్యం, బియ్యం ఎగుమతి కుంభకోణం సందర్భంలో ముగ్గురు రైల్వే ఉద్యోగులను పోలీసులు అరెస్టుచేసినట్లు మద్రాసు వార్త.

ఇరానీ ట్రోఫీ పోటీలో విశ్వనాథ్ డబుల్ సెంచరీ

రెండవ ఇన్నింగ్స్‌లో కర్ణాటక జట్టుచే 2 వికెట్లకు 314 పరుగులతో డిక్లేర్

అహమ్మదాబాద్, అక్టోబరు 28 — ఇక్కడ జరుగుతున్న ఇరానీ కప్ పోటీలో నేడు లంచ్ విరామ సమయం అనంతరం ఆరగంటకు కర్ణాటక జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 314 పరుగులకు డిక్లేర్ చేసింది.

ఇండియా రెస్ట్ జట్టుకంటె మొదటి ఇన్నింగ్స్‌లో 52 పరుగులు అధికంగా చేసింది. పోటీలో నేడు కడపటి రోజు.

విశ్వనాథ్ 200, సంజయ్ దేశాయ్ 55 పరుగులు చేశారు. బ్రిజేష్ పటేల్ 35 పరుగులతో బ్యాట్ చేస్తున్నాడు. విశ్వనాథ్ అవుట్ కాలేదు.

ఇప్పటి స్కోరుతో కర్ణాటక జట్టు 366 పరుగులతో ఆధిక్యత సంపాదించింది.

ప్రపంచ వ్యాయామ పోటీలు

సోఫియా, అక్టోబరు 28— వర్సాలో నిన్న ప్రారంభమైన ప్రపంచ వ్యాయామ పోటీలలో రష్యా, జపాన్‌లు ఎక్కువగా స్వర్ణపతకాలను కైవసం చేసుకొన్నాయి.

రష్యా నాల్గు, జపాన్ మూడు పతకాలను గెల్చుకున్నది.

ఆస్ట్రేలియాలో దక్షిణాఫ్రికా వ్యతిరేక ప్రదర్శనలు

సిడ్నీ, అక్టోబరు 28—దక్షిణాఫ్రికా గోల్ఫ్ ఆటగాళ్ళకు వ్యతిరేకంగా నిన్న ఇక్కడ ప్రదర్శనలు జరిగాయి.

దక్షిణాఫ్రికా జాతి వివక్ష విధానాలకు వ్యతిరేకంగా జరిగినాయి.

పూనాలో బ్యాడ్‌మింటన్ పోటీలు

పూనా, అక్టోబర్ 28 — వెస్టర్న్ ఇండియా ఛాంపియన్‌షిప్ బ్యాడ్మింటన్ పోటీలో ఆర్థి దీపెక్ అదిత్ పాల్వియాను ప్రిక్వార్టర్ ఫైనల్స్ 15-6, 5-15, 15-7 స్కోరుతో ఓడించాడు.

కలకత్తాలో ప్రపంచ టేబిల్ టెన్నిస్ పోటీలు

కలకత్తా, అక్టోబరు 28— వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో ఇక్కడ అంతర్జాతీయ టేబిల్ టెన్నిస్ పోటీలు నిర్వహించే నిమిత్తం ప్రత్యేకమైన స్టేడియం నిర్మించడానికి పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, కార్యనిర్వాహక సంఘం చేస్తున్న కృషి పట్ల హాంగ్‌కాంగ్ టేబిల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంగ్‌వింగ్‌కాంగ్ నేడు హర్షం వ్యక్తం చేశారు.

నాయుడు క్రికెట్ ఛాంపియన్ షిప్

జైపూర్, అక్టోబరు 28— రాజస్థాన్ జట్టును ఓడించి ఉత్తర ప్రదేశ్ జట్టు సెంట్రల్ జోన్ సి.కె. నాయుడు క్రికెట్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకొన్నది.

అమ్మకమునకు

జెర్సీ డైరీ ఫారం — నాగులదేవుపాడు

పై ఫారములోనున్న జెర్సీ, హోల్‌స్టైన్, గవర్సీ, బర్‌షైర్ సంకరజాతి ఆవులు, పెయ్యలు జెర్సి ఎంపోతుతోనూ సుమారు ముప్పై (30) అమ్మకమునకు గలవు మొత్తముగా కొనగలిగినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. కావలసినవారు వ్యయముగా సంప్రతించవచ్చును. రూటు : ఏలూరునుండి జంగారెడ్డిగూడెం ఫర్‌రూట్‌లో 6వ మైలు నాగులదేవుపాడు దిగవలెను.

అడ్రసు : రావులపల్లి మదన మోహనరావు,
పెదపేగి (పోస్టు) — (పయా) గోపన్నపాలెం,
ఏలూరు తాలూకా, ప॥గో॥ జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము (అటవీ శాఖ)

హామిల్టు డివిజన్ — రాజమండ్రి.

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ సంకలము చేసిన, ఆఫీసరు వారికి తేదీ 11-11-1974 సాయంకాలము 4 గంటలకు చేరునట్లుగా దిగువ తెలిపిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి ఈ పనులు చేయుటకు టెండర్లు దాఖలు పరచుకొనువారు, అదేరోజు సాయంకాలము 4-1) గంటకు టెండర్లు విప్పు సమయమునందు, జిల్లా అటవీ శాఖాధికారి సామిల్లు డివిజన్ ఆఫీసునందు హాజరు కావచ్చును. టెండర్లు జిల్లా అటవీ శాఖాధికారిచేగాని వారి అనుమతిపొందిన పరియోకరిచేగాని విప్పబడును.

షెడ్యూలు

క్రమ సంఖ్య	ఎక్కడ	పని పరిమాణము	ధరావతు కట్టవలసిన సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి
	చెక్కతో గుమ్మము ఫ్రేములు కిటికీ ఫ్రేములు. వెంటిలేటరు ఫ్రేములు మరియు కిటికీ తలుపులు. టెండరు నిబంధనల ప్రకారము చేయుటకు మజదూరి			పని మొదలుపెట్టిన తరువాత 9 నెలల వరకు గాని లేక ప్రయారిటీ ప్రకారం. అంతకు ముందుగాగాని
	గుమ్మము ఫ్రేములు :			
(1)	900 × 2130 మిలిమీటరు	1.200	110	—డిటో—
(2)	850 × 2130 మిలిమీటరు	2.400	220	—డిటో—
(3)	800 × 2130 మిలిమీటరు	1.200	110	—డిటో—
(4)	850 × 2000 మిలిమీటరు	240	25	—డిటో—
	కిటికీ ఫ్రేములు :			
(5)	1615 × 1680 మిలిమీటరు	600	525	—డిటో—
(6)	1220 × 1680 మిలిమీటరు	1770	245	—డిటో—
(7)	1220 × 1520 మిలిమీటరు	360	50	—డిటో—
(8)	1220 × 790 మిలిమీటరు	240	30	—డిటో—
	వెంటిలేటరు ఫ్రేములు :			
(9)	2555 × 300 మిలిమీటరు	600	310	—డిటో—
	కిటికీ తలుపులు :			
	కిటికీ తలుపులు పై క్రింది కిటికీ సైజులకు సరిపడునట్లుగా :—			
(10)	1615 × 1680 మిలిమీటరు	600	235	—డిటో—
(11)	1220 × 1680 మిలిమీటరు	1770	1030	—డిటో—
(12)	1220 × 1520 మిలిమీటరు	360	225	—డిటో—
(13)	1220 × 790 మిలిమీటరు	240	50	—డిటో—

ప్రతి ఒక పనికును పిడివిధిగా టెండరు ఫారము మరియు షరతులు ఒక్కొక్కటికి రూ. 2-00 మైనర్ (మామూలుగానే) నుండి మరియు ఇతర ద్వారాగాను, డబ్బు రూపేణ మరగాని చెల్లించి, జిల్లా అటవీ శాఖాధికారి, సామిల్లు డివిజన్, రాజమండ్రి ఆఫీసు నుండి తి. 7-11-74 వరకు పొందవచ్చును. టెండర్లు పట్టిన ఫారములో మాత్రమే పంపవలయును.

(సం॥) కె. సుబ్బారావు,
జిల్లా అటవీ శాఖాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి.

విపణివీధి

బంగారం, వెండి

బొంబాయి, అక్టోబరు 28—	
బంగారం స్టాండర్డ్	506-00
" ప్రియమైన	—
" సావరిన్	—
వెండి (996)	1210-00
" (916)	1180-00
మద్రాసు, అక్టోబరు 28—	
బంగారం సావరిన్	410-00
వెండి కిలో	1265-00
" పదిగ్రాములు	12-75

నూనెలు

విజయవాడ, అక్టోబరు 28—	
కొబ్బరినూనె డబ్బా	186-00
నువ్వులనూనె (పది కిలోలు)	92-03
వేరుసెనగ నూనె	795-00

అపరాలు

మినుములు క్వింటాల్	180-00
పెసలు	190-00
సెనగలు	250-00
కందులు	250-00
ధనియాలు	875-00

బెల్లం

అనకాపల్లిలో ఒకటవ రకం	218-50
మూడవ రకం	194-00
తునిలో ఒకటవ రకం	190-00
" మూడవ రకం	165-00

బియ్యం

నంబర్లు	240-00
అట్కాయ	205-00

చక్కెర

మద్రాసులో	433-00	435-00

హాకీ క్రీడాకారులకు శిక్షణ

న్యూఢిల్లీ, అక్టోబరు 28— 1976లో హాంకాంగ్‌లో జరిగే ఒలింపిక్ హాకీ పోటీలకు, వచ్చే మార్చిలో జరిగే ప్రపంచ హాకీ పోటీలకు భారత జట్టును సిద్ధం చేసే నిమిత్తం సమంజసమైన పేరిటుంచి శిక్షణకై జలంధర్‌కు క్రీడాకారులను పంపుతామని అఖిల భారత ఒలింపిక్ క్రీడాకారుల సంఘం నిశ్చయించింది.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-1
Editor : Narla Venkateswara Rao